Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి: 4 సంచిక: 95
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
ఆదివారం 24, సెప్టెంబర్-2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## రాష్ట్రంలో 36 వేల కోట్ల రైతు రుణమాఫీ



3లో..

# షెడ్యూల్ ప్రకారమే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

- అక్టోబర్ 3, 4, 5 తేదీల్లో కేంద్ర ఎన్నికల బృందం పర్యటన
- రాష్ట్రంలో కొత్తగా 15లక్షల మంది ఓటర్ల చేరిక
- 6.99 లక్షల యువ ఓటర్లను నమోదు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్23 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బీఆర్కే భవన్‌లో ఆయన శనివారం మీడియా సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా మీడియతో మాట్లాడారు. ఎన్నికలకు రెండు, మూడు నెలలు మాత్రమే సమయం ఉందని తెలిపారు. జిల్లాల్లో అధికారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 15లక్షల మంది ఓటర్లుగా చేరారన్నారు. ముఖ్యంగా యువత, మహిళా ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. 6.99 లక్షల యువ ఓటర్లను నమోదు చేయించినట్లు చెప్పారు. మహిళా ఓట్ల సంఖ్య పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహణ జరగనుందని చెప్పారు. అక్టోబర్ 3, 4, 5 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో పర్యటన ఉంటుందని చెప్పారు. ఈవీఎంల తనిఖీ జరుగుతోందని, తుది ఓటర్ల జాబితా పూర్తయ్యాక జిల్లాల్లో సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏజెన్సీలతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర పరిధిలో మిగతా 3లో..



## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దు



హైదరాబాద్-ప్రజామంటలు : ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దుచేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. మొత్తం 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 2.32 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అయితే పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని, హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. పరీక్షను రద్దు చేయాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అభ్యర్థుల పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పరీక్షను రద్దుచేస్తూ తీర్పు వెలువరించింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్వహణా సంస్థను ఆదేశించింది. అయితే హైకోర్టు తీర్పుపై టీఎస్‌పీఎస్సీ డివిజన్ బెంచ్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తున్నది. పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్-1 పరీక్ష ఓసారి రద్దయిన విషయం తెలిసిందే.

## రాష్ట్రంలో 36 వేల కోట్ల రైతు రుణమాఫీ

- రైతుబంధు పథకంతో రైతులకు ఆర్థిక భరోసా
- అంక్సాపూర్ లో 13 కోట్ల విలువైన అభివృద్ధి
- పలు పనులకు మంత్రి వేముల శంకుస్థాపన 3లో..

## నిర్మల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.50కోట్ల యూఎఫ్ఐడీసీ నిధులు



- పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తాం: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి 3లో..

## పాలమూరు-రంగారెడ్డిపై విపక్షాలవి దుష్ప్రచారం

- ప్రాజెక్టును అడ్డుకునేందుకు వారంతా విశ్వ ప్రయత్నాలు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 4లో..

## అభిమానులకు ప్రపంచకప్ ఫీవర్

స్పాన్సర్లను బట్టి మారుతున్న కప్ పేరు

# అసంతృప్తులకు బుజ్జగింపులు..ఆశలు

- పదవులకు హామీ ఇస్తూ ఒక్కటి చేసే యత్నం
- రంగంలోకి దిగిన మంత్రి కెటిఆర్



హైదరాబాద్-ప్రజామంటలు: అసంతృప్తి ఉన్న నియోజకవర్గాలపై బీఆర్ఆర్ అధినాయత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అసంతృప్తి ఉన్న లీడర్లను పిలిచి ఒక్కో స్థాయిలో చర్చలు జరుపుతున్నారు. సీట్లు లభించని వాళ్లకు భవిష్యత్‌లో మంచి స్థానం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. ఈ క్రమంలో కడియం శ్రీహరి, రాజయ్యల మధ్య రాజకీ కుదిర్చారు. ముత్తిరెడ్డి స్థానంలో పల్లా రాజేశ్వర రెడ్డిని జనగామలో దింపేలా ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఈ క్రమంలో ముత్తిరెడ్డి, రాజయ్యలకు ఆర్టీసీ, రైతుబంధు పరిషత్ ఛైర్మన్ పదవులు ఇచ్చేలా హామీ ఇచ్చినట్లు సమాచరం. ఈ క్రమంలో నచ్చిన వారు ఉంటున్నారు నచ్చని వాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోతున్నారు. మంత్రి కెటిఆర్ ఈ బాధ్యతను భుజాన వేసుకున్నారు. టికెట్లు ప్రకటించిన తర్వాత బీఆర్ఎస్‌లో అసంతృప్తి భగ్గుమంది. ఎప్పటి నుంచో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు కొందరు బహిరంగంగానే విమర్శలు చేయడం ప్రారంభించారు. మరికొందరు లోలోపలే రగిలిపోతూ పార్టీలోనే ఉంటూ ప్రత్యర్థుల విజయావకాశాలను దెబ్బతీసే పక్రియలో మునిగిపోయారు. ఇంకొందరు పార్టీకి రాజీనామా చేసే వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. బీఆర్ఎస్‌లో ఉప్పునిప్పులా ఉండే ఇద్దరు నేతలు చేతులు కలిపారు. తన ప్రత్యర్థి విజయం కోసం ప్రయత్నిస్తానని చెప్పడం తెలంగాణ రాజకీయాల్లో హైలైట్‌గా నిలిచింది. స్టేషన్ ఘన్‌పూర్ అనగానే ఠక్కున గుర్తుకు వచ్చే రెండు పేర్లు కడియం శ్రీహరి, రాజయ్య. ఎప్పటి నుంచో వీళ్లిద్దరి మధ్య రాజకీయం మండుతూనే ఉంటుంది. ఒకరిపై ఒకరు నేరుగానే విమర్శలు చేసుకుంటారు. ఎన్నికలు సమీపిస్తున్న టైంలో వీళ్ల రాజకీయం ఏ స్థాయికి వెళ్తుందో అన్న కంగారు బీఆర్ఎస్ పార్టీలో ఉండేది. అంచనాలను తలకిందులు చేస్తూ కడియం శ్రీహరి, రాజయ్య చేతులు కలిపారు. అంతకాదు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి విజయం కోసం పని చేస్తానంటూ రాజయ్య ప్రకటించడం ఇక్క మరో హైలైట్. ఎప్పుడూ ఢీ అంటే ఢీ అనే ప్రత్యర్థులు ఒక ఫ్రేమ్‌లోకి రావడమే తెలంగాణ రాజకీయాల్లోనే ఓ మలుపుగా చూడాలి. ఇలా రెబల్ బెడద ఉన్న నియోజకవర్గాల్లో మిగతా 3లో..

# కాంగ్రెస్‌లో చేరుతున్న టిడిపి బ్యాచ్

- ఒక్కొక్కరుగా చేరుతున్న నేతలు
- ఇప్పటికే తుమ్మల,సీతా దయాకర్‌ల చేరిక
- తరవాత జాబితాలో మైనంపల్లి తదితరులు
- బిజెపిలో ఉన్న నేతలకూ గాలం
- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న రేవంత్




హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-23) తెలంగాణా రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎవరూ ఊహించని విధంగా అడుగులు వేస్తోంది. అధికరా బిఆర్ఎస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. పాత టిడిపి గ్రూపును చేర్చుకోవడంలో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వేగంగా పావులు కదుపుతున్నారు. పాతతరం టిడిపి నేతలు ఒక్కొరొక్కరుగా ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే టిడిపి బలగాన్ని కాంగ్రెస్‌లో కలిపేస్తున్నారు.గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. రేవంత్ చాలా దూరదృష్టితో పనిచేస్తున్నారు. ఖమ్మంలో బలమైన నాయకుడిగా ఉన్న తుమ్మల నాగేశ్వర రావును కాంగ్రెస్‌లోకి రప్పించారు. మహబూబ్‌నరగ్‌లో సీతా దయాకర్ రెడ్డిని చేర్చుకున్నారు. ఇప్పుడు మైనంపల్లి హన్మంతరావును కూడా రప్పించే యత్నాల్లో ఉన్నారు. ఇప్పటిదాకా తెలంగాణలో ముక్కోణపు పోటీ ఉంటుందని అంతా అనుకుంటూ వచ్చారు. కానీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పొలిటికల్ గా పోలరైజేషన్ అవుతున్నట్లుగా సన్నివేశం కనిపిస్తోంది. మిగతా 2లో..

## ప్రజానాడి



# పార్టీలు, లా కమిషన్? అభిప్రాయలు తీసుకుంటాం

- జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభిప్రాయలను స్వీకరిస్తాం
- మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వెల్లడి
- జమిలి కమిటీ తొలి భేటీలో కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,సెప్టెంబర్23 : జమిలి ఎన్నికలపై ఏర్పాటైన కమిటీ తొలి సమావేశంలోనే కీలక నిర్ణయాలు తీసుకుంది. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభిప్రాయలను స్వీకరిస్తామని చెప్పింది. దీంతో పాటు లా కమిషన్? సలహాలను సైతం తీసుకుంటామని స్పష్టం చేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ.. శనివారం తొలిసారిగా సమావేశమైంది. ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే వర్చువల్‌గా హాజరు కాగా.. కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి హాజరు కాలేదని కమిటీ ఓ ప్రకటనను విడుదల చేసింది. కార్యాచరణ ప్రణాళికలు, అధికారిక సంప్రదింపులు ఎలా జరపాలన్న అంశాలపై కమిటీ చర్చించింది. కేంద్రం నిర్దేశించిన పనులకు పేపర్ వర్కు తయారు చేయడం, అవసరమైన విషయాలపై లోతైన పరిశోధనలు చేయడంపై చర్చలు జరిగినట్లు మిగతా 3లో..

# అమెరికా, ప్రపంచానికి చైనా ముప్పు

- చైనా యుద్ధానికి సిద్ధమవుతోంది
- అర్థ శతాబ్ధం కాలంగా కుట్ర..
- అమెరికా వాణిజ్య రహస్యాలపై ఆరాతీస్తోంది
- ఇండో - అమెరికన్ నిక్కీ హేలీ సంచలన వ్యాఖ్యలు

న్యూ హాంప్‌షైర్, సెప్టెంబర్23 : నిక్కీ హేలీ చైనాను ఉద్దేశించి కీలక హెచ్చరికలు చేశారు. న్యూ హాంప్ షైర్ లో జరిగిన ఆర్థిక వ్యవస్థపై మేజర్ పాలసీపై ఆమె మాట్లాడారు. అమెరికా, ప్రపంచానికి చైనా ముప్పుగా మారిందని ఆమె అన్నారు. చైనా యుద్ధానికి సిద్ధమవుతోందని అమెరికాను హెచ్చరించారు. అమెరికాను ఓడించేందుకు చైనా అర్థ శతాబ్ధం కాలంగా కుట్ర పన్నిందని ఆరోపించారు. ఇప్పటికే కొన్ని విషయాల్లో చైనా చైన్యం, అమెరికా సైన్యంతో సమానంగా ఉందని చెప్పారు. అంతకుముందు మరో రిపబ్లికన్ నేత, ఇండో అమెరికన్ వివేక్ రామస్వామి చైనా విదేశాంగ విధానంపై ప్రసంగించారు. చైనా, అమెరికా వాణిజ్య రహస్యాలను తెలుసుకుంటోందని, ఔషధాల నునంచి అధునాతన టెక్నాలజీ వరకు క్లిష్టమైన పరిశ్రమలను చైనా తన ఆధీనంలోకి తీసుకుంటుందని, ఆర్థికంగా వెనకబడిన దేశం నుంచి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చైనా అవతరించిందని నిక్కీ హేలీ అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ అమెరికాను మిగతా 3లో..

# ఎమ్మెల్సీ కవితను కలిసిన ఆర్ కృష్ణయ్య

ఓబీసీ కోటపై జాతీయస్థాయిలో కృషిచేయాలని వినతి

హైదరాబాద్,సెప్టెంబర్ 23 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైసీపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సమావేశం అయ్యారు. కృష్ణయ్యతో పాటు పలువురు బీసీ నేతలు కూడా కవితతో భేటీ అయ్యారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ కోట అమలు చేసేలా జాతీయ స్థాయిలో కృషి చేయాలని ఆమెను కోరారు. 40 ఏళ్ల నుంచి బీసీల కోసం పోరాటం చేస్తున్నామని.. ఢిల్లీలో దాదాపు 80 సార్లు ధర్నా చేశామని కృష్ణయ్య పేర్కొన్నారు. అలాగే.. బీసీల కోసం, బీసీ బిల్లు కోసం 65 సార్లు ప్రధాన మంత్రులను కలిసామని, కానీ ఈనాటికి బీసీలకు తీరని న్యాయం జరుగుతునే ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. అన్ని పార్టీలను కలిసి బీసీ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టేలా చేయాలని కవితతో చర్చించామని ఆయన చెప్పుకొచ్చారు. దశాబ్దాలుగా బీసీ బిల్లుకు మోక్షం కలగటంలేదని.. ఇప్పటికైనా పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక, బీసీల బిల్లు ప్రవేశపెట్టే సమయం వచ్చిందని బీసీల నినాదం ఢిల్లీని తాకిందన్నారు.. ఇక బీసీ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టేందుకు కలిసి కట్టుగా పోరాటం చేయాలని మిగతా 2లో..

# ఆమోదం సరే... అమలయ్యేది ఎప్పుడు?

హైదరాబాద్-ప్రజామంటలు

ఎంతోకాలం ఎదురుచూసిన చట్టసభలలలో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దేశ వ్యాప్తంగా మహిళలు సంబరాలు చేసుకుంటున్నారు. అయినా, వారికి ఎక్కడో ఒక అనుమానం. కల నెరవేరింది.. అది అమలయ్యేది ఎప్పుడు అనే ప్రశ్న మాత్రం మిగిలే ఉంది. మహిళా రిజర్వేషన్లకు 2023లో ఆమోదం తెలిపారు. మరి 2024 నుంచి అమలులోకి వస్తుందా లేక 2029లోనా, లేదంటే 2034 వరకూ ఆగాలా ఇంకా ఎక్కువ సమయం పడుతుందా? ఇన్ని అనుమానాలకు ప్రధాన కారణం డీలిమిటేషన్. అంటే నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ. బిల్లులో ఏముందంటే 'రాజ్యాంగ సవరణ (128 వ రాజ్యాంగ సవరణ) చట్టం-2023 అమలులోకి వచ్చిన తర్వాత జరిగే జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాలను పునర్విభజించి, 15 ఏళ్లపాటు రిజర్వేషన్ అమలు చేస్తాం' అని పేర్కొంది. అయితే, జనాభా లెక్కల ప్రక్రియ, ఆపై రాజ్యాంగ నిబంధనల ఆధారంగా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ఎప్పుడు పూర్తి చేయాలనే దానిపై నిర్దిష్టమైన తేదీలేమీ లేవు. కాబట్టి ఈ చట్టం ఎప్పటి నుంచి అమలు లోకి వస్తుందనే ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర కూడా సమాధానం లేదు. అసలు ఈ చట్టంతో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ అంటే ఏమిటోచూద్దాం..జనాభా ప్రాతిపదికన కాలానుగుణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాలను పునర్వ్యవస్థీకరించటాన్ని డీలిమిటేషన్ అంటారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా నియోజకవర్గాల సంఖ్య కూడా పెరుగుతుంది. అయితే, 1976లో జరిగిన రాజ్యాంగ సవరణ తర్వాత 2001 వరకు లోక్‌సభ నియోజకవర్గాల విస్తరణ



నిలిపి వేశారు. అలాగే 2001లో జరిగిన రాజ్యాంగ సవ రణ ద్వారా 2026 వరకు లోక్‌సభ నియోజక వర్గాల విస్తరణను నిలిపేశారు. 2008లో దేశంలోని కొన్ని రా( ష్టాల్లో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగి, దాని ప్రకారం 2009 నుంచి తదుపరి ఎన్నికలు జరిగాయి. కానీ సీట్ల సంఖ్య పెరగలేదు. దీంతో లోక్‌సభ సభ్యుల సంఖ్య 543గానే ఉండిపోయింది. మరోవైపు, భారతదేశం జనాభాలో ప్రపంచంలో మొదటి స్థానానికి చేరింది. దాంతో అందరికీ ప్రాతినిధ్యం దక్కాలంటే లోక్‌సభ సంఖ్యను పెంచాల్సిన అవసరం ఏర్పడింది. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన ప్రభుత్వం డీలిమిటేషన్ తర్వాత అమలు చేస్తామని చెబుతోంది. ఇక ఈ డీలిమిటేషన్‌కు జనాభా లెక్కలు ప్రాతిపదిక అవుతుంది. ప్రతి పదేళ్లకొకసారి దేశ జనాభాని లెక్కిస్తారు. చివరి జనాభా లెక్కలు 2011లో జరిగాయి. మళ్లీ 2021లో జరగాల్సి ఉండగా, కోవిడ్ కారణంగా నిర్వహించ లేదు. మళ్లీ జన గణన ఎప్పుడన్నదానిపై స్పష్టత లేదు. వాస్తవానికి, 2001లో చేసిన రాజ్యాంగ సవరణ ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్యను 2026 తర్వాత పెంచుకోవచ్చు. భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల ప్రకారం ..అంటే 2031 సెన్సస్ ప్రకారం నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరుగుతుంది. దాని నిర్ణయం ప్రకారం మహిళలకు సీట్లను కేటాయిస్తారు. అప్పటి వరకు, 2001 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాలు కొనసాగుతాయి. ఇక, జనాభా లెక్కల కార్యక్రమాన్ని ఇప్పటికిప్పుడు చేపట్టినా, దాని తుది నివేదిక రావడానికి సమయం పడుతుంది. ఆ తర్వాత డీలిమిటేషన్ పని ప్రారంభమవుతుంది. ఇదో సుదీర్ఘ ప్రక్రియ. కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. 2031లోనే జనాభా గణన జరుగుతుందనుకుంటే, మహిళ రిజర్వేషన్ అమలు 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే సాధ్యమవుతుంది. ఇదంతా జరగడానికి కనీసం పదేళ్లు పడుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఆర్టికల్ 82 ( 2001లో సవరణ జరిగినది) ప్రకారం 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల కంటే ముందు డీలిమిటేషన్‌ను కుదరదు. అది 2031 జనాభా లెక్కల ప్రకారమే జరుగుతుంది. డీలిమిటేషన్ కమిషన్ తన తుది నివేదికను ఇవ్వడానికి 3 నుండి 4 సంవత్సరాలు పట్టొచ్చు. అంతేకాకుండా, జనాభా నిష్పత్తి మార్పులను బట్టి రాబోయే డీలిమిటేషన్‌లో చాలా వివాదాలు తలెత్తుతాయి. కాబట్టి ఇదంతా జరగడానికి 2037 లేదా 2039 వరకు పట్టొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా అసలు విషయం తెలియటంతో మహిళలో బిల్లు పాసైందన్న సంతోషం కాస్తా ఆవిరయిపోయింది.

## కిషన్‌రెడ్డిపై పెరుగుతున్న అసంతృప్తి



హైదరాబాద్-ప్రజామంటలు: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యవహారశైలిపై ఆ పార్టీ నేతల్లో అసంతృప్తి పెరుగుతున్నది. మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ నియంతృత్వ ధోరణిలో ప్రవర్తించేవాడని, కిషన్‌రెడ్డి రాకతో తమకు స్వేచ్ఛ దొరుకుతుందని భావించామని, కానీ పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయ్యిందని పలువురు నేతలు వాపోతున్నారు. 'రాష్ట్రస్థాయిలో అధికార ప్రతినిధులు తప్ప మిగతా వారెవరూ మీడియాతో మాట్లాడొద్దని, కనీసం మీడియా ప్రతినిధులను కలువొద్దు' అని కట్టడి చేశారని మండిపడుతున్నారు. ఎవరైనా మీడియాతో మాట్లాడితే వారికి క్లాస్ పీకుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నలుగురైదుగురే టీవీల్లో, పేపర్లలో కనిపిస్తూ, నేతలుగా చెలామణి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలోని మీడియా పాయింట్‌ను కూడా ఎత్తివేస్తుండటాన్ని ఆ పార్టీ తప్పుబడుతున్నారు. 'ఉన్న వాళ్ల నోర్లు మూయడం కాదు.. పార్టీని విడిచిపెట్టి పోయేవాళ్లను ఆపండి' అంటూ కొందరు నేతలకు చురకలు అంటిస్తున్నారు. అంబర్‌పేట సీనియర్ నేత వెంకటరెడ్డి పార్టీని వీడటాన్ని ప్రస్తావిస్తున్నారు. దశాబ్దాలుగా బీజేపీలో ఉంటూ, కిషన్‌రెడ్డికే శిక్షణ ఇచ్చిన, గురువుగా భావించిన వ్యక్తే పార్టీని వీడుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఓ మాజీ ఎంపీ ఇంట్లో దాదాపు 10 మంది ముఖ్య నేతలు సమావేశమై కలిసికట్టుగా కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు జరిపిన చర్చలను కూడా ప్రస్తావిస్తున్నారు. మరోవైపు ఈ బృందంలోని కొందరు నేతలను రాష్ట్ర నాయకత్వం బుజ్జగించడంతో వెనక్కి తగ్గారని సమాచారం. మిగతా నేతలు 'తెల్ల ఏనుగుల' లాంటివాళ్లని, బీజేపీలో ఉన్నా ప్రయోజనం లేదని, వెళ్లిపోయినా పెద్దగా నష్టం జరగదని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్టు తెలిసింది. నిత్యం అసంతృప్తితో ఉండే ఆ నేతలు కాంగ్రెస్‌లోకి వెళ్తే తమ నెత్తిన పాలుపోసినట్టు అవుతుందని భావిస్తున్నట్టు సమాచారం.

## మూడు రోజులపాటు వర్షాలు పడే అవకాశం



హైదరాబాద్-ప్రజామంటలు: తెలంగాణలో ఈ వానకాలం 15 శాతం అధిక వర్షపా తం నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా శనివారం నుంచి రాష్ట్రం లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సహా 16 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. ఈ నెల 25 నుం చి నైరుతి రుతుపవనాలు తిరోగమనం చెందుతాయని, రాజస్థాన్ నుంచి వెనుతిరుగుతాయని వెల్లడించింది. ఈ ప్రభావంతో డిసెంబర్ వరకూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని ఐఎండీ శాస్త్రవేత్త శ్రావణి తెలిపారు. అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం సాయంత్రం నుంచి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయని పేర్కొన్నది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. గురువారం రాత్రి నుంచి కురిసిన వర్షాలకు పలు ప్రాంతాలు తడిసిముద్దయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల్లో వాన దంచికొట్టింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో అత్యధికంగా 141 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాలకు హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో అకస్మాత్తుగా గోడకూలి మోరె పెద్దసాంబయ్య, సారక్క, జోగమ్మ మృతిచెందారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి

### మంత్రి కెటిఆర్ సంతాపం

హైదరాబాద్-ప్రజామంటలు: పరిగి మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పరిగి ప్రాంతానికి ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన ఆత్మకు శాతి కలగాలని ప్రార్థించారు. హరీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్వర్ రెడ్డి మృతిపట్ల మంత్రి హరీశ్ రావు సంతాపం వ్యక్తంచేశారు. పరిగి ఎమ్మెల్యేగా, ఉప సభాపతిగా, సీనియర్ రాజకీయ నేతగా గొప్ప సేవలు అందించారని చెప్పారు. ఆయన కుమారుడు, ప్రస్తుత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హరీశ్వర్ రెడ్డి మృతిపట్ల మంత్రి సబితా ఇంద్రారెడ్డిగ్రాఘ్భంతి వ్యక్తంచేశారు. రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి, జిల్లాకు తీరన లోటన్నారు. రంగారెడ్డి జిల్లాలో సీనియర్ నేతగా జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు. హరీశ్వర్ రెడ్డి మృతదేహానికి మంత్రి పట్నం మహేందర్ రెడ్డి నివాళులర్పించారు. శనివారం ఉదయం వికారాబాద్‌లోనని ఆయన నివాసానికి వెళ్లిన మంత్రి మహేందర్ రెడ్డి.. ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు. హరీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్‌గా, పరిగి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు తీరనిదన్నారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో.. ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు మంత్రి మహేందర్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కొప్పుల హరీశ్వర్ రెడ్డి మరణంపై స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లా రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## కాంగ్రెస్‌లో చేరుతున్న టిడిపి బ్యాచ్

అధికార బీయారెస్ వ్యతిరేక ఓట్ల మీద ఆశలు పెట్టుకుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు నిలువునా కాంగ్రెస్ బీజేపీల మధ్యన చీలితే మరోసారి సులువుగా అధికారం దక్కించుకోవచ్చునని ఆ పార్టీ భావిస్తోంది. కానీ మొత్తం కాంగ్రెస్ చుట్టూ రాజకీయం తిరుగుతోంది. అసలు తెలంగాణాలో బీజేపీ కీలకమైన శక్తి అన్నట్లుగా ఫోకస్ వచ్చినా అది కాస్తా బండిని తప్పించడంతో తుస్సుమంది. కర్నాటక ఎన్నికల తరువాత సీన్ మొత్తం మారిపోయింది. కర్నాటకలో కనుక బీజేపీ గెలిచి ఉంటే ఎలా ఉండేదో కానీ అక్కడ ఓడి తెలంగాణాలో చూస్తే కమలం మెల్లగా వాడిపోతోంది. బండి సంజయ్ ని మార్చడంతో వర్గ పోరు ఒక వైపు ఉంది. సీనియర్ నేతల మధ్య అసలు పడడం లేదు. ఈ పరిణామాలు చాలవన్నట్లుగా ఇపుడు బీజేపీలో ఉన్న సీనియర్ల చూపు టీ కాంగ్రెస్ మీద పడింది అని అంటున్నారు. బీఆర్ఎస్‌ను ని గద్దె దించాలీ అంటే ధీటైన పార్టీగా కాంగ్రెస్ మాత్రమే ఉంటుందని తెలంగాణా బీజేపీ నేతలు కొందరు నమ్ముతున్నారు. మాజీ ఎంపీలు ఇటీవల కలసి దీని మీద చర్చించారని బాంబు లాంటి వార్త అయితే ఇపుడు ప్రచారం అవుతోంది. తెలంగాణాలో కెసిఆర్‌ను గద్దె దించడం ప్రధానం అనుకుంటూ వస్తున్న బీజేపీ నేతలు ఆ పని కమలం పార్టీలో ఉంటే అసలు సాకారం కాదని గ్రహించి మెల్లగా హస్తం గూటికి చేరాలని చూస్తున్నారు. ఈ విషయం మీద ఇప్పటికే అనేకసార్లు బీజేపీలో ఉన్న మాజీ ఎంపీలు సమావేశం అయ్యారని ప్రచారం సాగుతోంది. వీరంతా తమలో తాము చర్చించుకోవడమే కాకుండా కాంగ్రెస్ నేతలతో కూడా టచ్ లో ఉన్నట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి కనుక స్పష్టమైన హామీ ఒకటి లభిస్తే సీనియర్ నేతలతో పాటు చాలా మంది బీజేపీ నుంచి వెళ్ళి హస్తం పార్టీలో చేరిపోతారని టాక్. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా బిఆర్ఎస్‌కు చెక్ పెట్టాలని కూడా చూస్తున్నారు. ఆ పని బీజేపీ వల్ల కాదు అని తేలిపోయిన క్రమంలో ఆ పార్టీలో ఇంకా తాము ఉంటే మరోసారి కెసిఆర్ అధికారంలోకి వస్తుందని కూడా లెక్కలేసుకుంటున్నారు. అందుకే ఓట్ల చీలికకు అసలు అవకాశం ఇవ్వకుండా చేయాలంటే కాంగ్రెస్ ని బలోపేతం చేయాలని వారు డిసైడ్ అయినట్లుగా తెలుస్తోంది. ఇది నిజంగా బీజేపీకి షాకింగ్ పరిణామం అని చెప్పాలి. బీజేపీ నుంచి బిగ్ షాట్స్ ఇలా ఆలోచిస్తూంటే కాంగ్రెస్ కనుక వారిని రమ్మని ఆహ్వానిస్తే మెజారిటీ నాయకులు బీజేపీ నుంచి జంప్ అవుతారు అని అంటున్నారు. అదే కనుక జరిగితే సరిగ్గా ఎన్నికల వేళ టీ బీజేపీ ఖాళీ అవుతుందా అన్న కొత్త చర్చ కూడా మొదలైంది. రానున్న కొద్ది రోజులలో తెలంగాణాలో అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకుంటాయని అంటున్నారు. ఇకపోతే కొద్ది రోజులుగా మైనంపల్లి అధిష్ఠానంపై అలకబూనారు. తన కొడుకుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని గుస్సా అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీకి రాజీనామా చేశారు. మైనంపల్లి మల్కాజ్‌గిరి, మెదక్ రెండు అసెంబ్లీ సీట్లు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్‌లో మొదలైన బుజ్జగింపుల పర్వం

హైదరాబాద్-ప్రజామంటలు: కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా అభ్యర్థులకు ధోకా ఉండదు. ఏ నియోజక వర్గానికి వెళ్లినా ఆశావహుల జాబితా చాంతాడంత ఉంటుంది. కాబట్టి హస్తం పార్టీలో ప్రతిసారి టిక్కెట్ల పంచాయితీ తప్పదు. టికెట్ దక్కని వారు రెబల్స్‌గా మారట మూ జరుగుతోంది. కాబట్టి ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ లోక్ సభ టికెట్ల ఫార్ములాను తెరమీదకు తెస్తోంది. ఈ సారికి తప్పుకుంటే మరో ఆరు నెలల్లో జరిగే లోక్ సభ ఎన్నికలకు అవకాశం ఇస్తామంటూ ప్రతిపాదిస్తు న్నారు. అలాగే, ఎమ్మెల్సీ ఛాన్స్ కూడా ఉందంటూ రెబల్స్‌ని చల్లబరిచేందుకు ప్రయత్నిస్తున్నారు. టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న నేతల్లో చాలా మంది తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. టికెట్ తమకే దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ కోసం పోటీ పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. వారి లో బలమైన నాయకులు కూడా ఉన్నారు. ప్రస్తుతంగా లోక్ సభలో సభ్యులుగా ఉన్న తెలంగాణ కాంగ్రెస్ అగ్రనేతలు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి ఈసారి అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని బలంగా నమ్ముతున్న వారు ఈ సారి శాసన సభ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించు కోవాలనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి, హుజూర్ నగర్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు వీళ్ల టికెట్లు ఖరారైనట్టేనని ప్రచారం జరుగుతోంది. ఇక, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ కూడా ఈ సారి అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టారు. హుస్నాబాద్ స్థానం నుంచి పొన్నం ప్రభాకర్ దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడి నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన ప్రవీణ్ రెడ్డి కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయన గోడలపై రాసుకున్నారు. 2014 ఎన్నికల్లో ఆయనకు 62 వేల ఓట్లు వచ్చాయి. 2018లో మహాకూటమి పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని కాంగ్రెస్ సీపీఐకి కేటాయించింది. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన చాడ వెంకటరెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే ఒడితెల సతీశ్ కుమార్ చేతిలో ఓటమి పాలయ్యారు. కాగా, పొన్నం ప్రభాకర్ ఈ సారి ఎలాగైనా హుస్నాబాద్ నుంచి పోటీ చేయాలని భావిస్తు న్నారు. అయితే ఇదే స్థానాన్ని పొత్తులో భాగంగా సీపీఐ అడిగే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి చాడా వెంకట్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక, ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసేందుకు నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడి నుంచి మల్ రెడ్డి రాంరెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. ఇటీవల గాంధీ భవన్ లో గో బ్యాక్ మధుయాష్కీ అంటూ పోస్టర్లు వెలిశాయి. ప్యారాచూట్ లీడర్ అంటూ పోస్టర్లలో పేర్కొనడం కలకలం రేపింది. ఆ సందర్భంగా తనది ఎల్బీనగర్ సెగ్మెంటే అని మధుయాష్కీ గౌడ్ క్లారిటీ ఇచ్చారు. మల్కాజ్ గిరి టికెట్ ఆశిస్తున్న నందికంటి శ్రీధర్ ఇప్పటికే తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వాల్ రైటింగ్స్ పూర్తి చేసిన శ్రీధర్.. పండుగలు, పబ్బాలకు, అగ్రనేతలు వచ్చినప్పుడు భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. మంత్రి హరీశ్ రావును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరితే ఆ టికెట్ ను ఆయనకు కేటాయించే అవకాశం ఉంది. జూబ్లీ హిల్స్ స్థానాన్ని క్రికెటర్ అజారుద్దీన్, మాజీ మంత్రి దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఆమేర్ జావిద్ ఆశిస్తున్నారు. అలాగే జనగామ నుంచి పొన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బరిలోకి దిగాలనుకుంటున్నారు. పరకాల నుంచి కొండా మురళీధర్ రావు, ఇనగాల వెంకట్రామిరెడ్డి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ వెస్ట్ నుంచి సీనియర్ నేతలు జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి పోటీ పడుతున్నారు. వనపర్తి స్థానం నుంచి మాజీ మంత్రి జీ చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొల్లాపూర్ నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, జగదీశ్వర్ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి, టాస్క్ ఫోర్స్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ అసెంబ్లీ టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోలేదు. రేణుకాచౌదరి ఖమ్మం లోక్ సభ, చామల కిరణ్ కుమార్ భువనగిరి ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. బలమైన లీడర్లు పోటీ పడుతున్న అసెంబ్లీ టికెట్లను ఓ కొలిక్కి తెచ్చే పనిలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ నిమగ్నమైనట్టు తెలుస్తోంది. ఇందుకోసం సంప్రదిం పులు ప్రారంభించింది. ఇద్దరితోనూ మాట్లాడి ఎంపీ లేదా ఎమ్మెల్సీ గా అవకాశం ఇస్తామని బుజ్జగించేందుకు రెడీ అవుతున్నది. ఏక పక్షంగా టికెట్ కేటాయిస్తే రెబల్ గా బరిలోకి దిగడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కీలకమైన సెగ్మెంట్లలో బలమైన అభ్యర్థిని బరిలోకి దింపడం, తిరుగుబాటు అభ్యర్థులు బరిలో లేకుండా చూసుకోవడం ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వం ముందున్న పెద్ద పని. దీనిని హస్తం పెద్దలు ఎలా సాధిస్తారో చూడాలి!!

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడి

ఖానాపూర్,సెప్టెంబర్23 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడికి తెగబడిన ఘటన నిర్మల్ జిల్లాలో జరిగింది. బీఆర్ఎస్ నుంచి ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న భూక్యా జాన్సన్ నాయక శుక్రవారం రాత్రి రజూరా గ్రామంలో పర్యటించారు. అదే సమయంలో బీజేపీ మాజీ ఎంపీపీ భర్త గడ్డం రవీందర్ తన అనుచరులతో కలిసి అటుగా వచ్చారు. మద్యం మత్తులో ఉన్న రవీందర్, ఆయన అనుచరులు.. జాన్సన్ నాయక్ కారును ఢీకొట్టారు. అంతేకాకుండా జాన్సన్ మీద దాడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. బీఆర్ఎస్ నాయకులు సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మద్యం మత్తులో దాడిచేసిన బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్?కు తరలించారు. విషయం తెలుసుకున్న బీజేపీ నేత, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ తన అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్?కు చేరుకొని వీరంగం సృష్టించారు. పోలీసులపై దాడి చేసేలా కార్యకర్తలను రెచ్చగొట్టారు. అంతేకాకుండా.. స్టేషన్?లోని కిటికీలు, తలుపులను విరగ్గకొట్టి హంగామా చేశారు.

## కన్నుల పండువగా సాలకట్ల బ్రహ్మోత్సవాలు



తిరుపతి,సెప్టెంబర్23 : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఆరో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్ప స్వామి హనుమంత వాహనంపై తిరువాడ వీధుల్లో తిరుగుతూ భక్తులకు అభయం ఇచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన హనుమంత వాహన సేవ 10 గంటలకు ముగియనుంది. వాహన సేవల్లో భాగంగా సాయంత్రం 4 గంటలకు స్వర్ణరథంపై శ్రీవారు ఉరేగనున్నారు. మహిళా భక్తులే ఈ రథాన్ని లాగనున్నారు. ఇక రాత్రి 7 నుంచి 9 గంటల వరకు గజ వాహన సేవ నిర్వహించనున్నారు.

## సింగరేణి అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా...?

భద్రాద్రి కొత్తగూడెం,: సీఎం కేసీఆర్‌పై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు. సింగరేణి అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమని... ప్రభుత్వం సిద్ధమా? అని సవాల్ విసిరారు. సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాక్‌ల వేలంలో సింగరేణి పాల్గొనకుండా కేసీఆర్ అడ్డుకున్నార న్నారు. కోయగూడెం బ్లాక్ అరబిందో శరత్ చంద్రారెడ్డి కి కట్టబెట్టి లబ్ది పొందారని ఈటల ఆరోపించారు. ఉద్యమ సమయంలో ఉత్తర తెలంగాణను బొంద లగడ్డగా మార్చారన్న కేసీఆర్, తెలంగాణ వచ్చాక 12 నుంచి 20 ఓపెన్ కాస్ట్ గనులు ఎలా ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతి పాలన ప్రజల్లోకి వెళ్ళకుండా చానల్స్ పత్రికల యాజమాన్యాలను కబ్జా చేశారన్నారు. యూట్యూబ్ చానల్స్ వారిని అక్రమ కేసులతో వేధిస్తున్నారని ఈటల అన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన ఆర్ కృష్ణయ్య

(మొదటిపేజీ తరువాయి)

ఆర్.కృష్ణయ్య అన్నారు. ఇక, మహిళ బిల్లులో ఓబీసీ సబ్ కోటా ఏర్పాటు చేయాలని కోరామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ నెల 26న హైదరాబాద్ లోని జలవిహార్ లో బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాలతో పెద్ద సమావేశం కానున్నట్లు ఆయన వెల్లడిం చారు. మహిళ బిల్లు పెట్టినప్పుడు పార్టీలకు అతీతంగా సపోర్ట్ చేశారు.. మహిళ బిల్లు రావడంతో బీసీ బిల్లు అంశం ముందుకు వచ్చింది.. బీసీ ఉద్యమన్ని ముందుకు తీసుకోవాలి.. బీసీ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు అందించాలి అని ఆర్.కృష్ణయ్య కోరారు.





## హరీశ్వర్ రెడ్డి అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలి : సీఎం కేసీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్23 : పరిగి మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఏపీ మాజీ ఉపసభాపతి కొప్పుల హరీశ్వర్ రెడ్డి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేసిన కొప్పుల హరీశ్వర్‌రెడ్డి(78) శుక్రవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. పరిగిలో నివాసముంటున్న ఆయనకు శుక్రవారం రాత్రి 10.10 గంటల సమయంలో గుండెపోటు వచ్చిందని, వెంటనే పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొం దుతూ మృతి చెందారని కుటుంబసభ్యులు తెలిపారు. హరీశ్వ ర్‌రెడ్డి1985,1994,1999, 2004, 2009 ఎన్నికలలో పరిగి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వార్డు సభ్యుడిగా రాజ కీయ జీవితం ప్రారంభించిన హరీశ్వర్‌రెడ్డి పరిగి ఉప సర్పం చ్‌గా, 1978లో సర్పంచ్‌గా,సమితి వైస్‌చైర్మన్‌గా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో డిప్యూటీ స్పీక ర్‌గా పనిచేశారు. హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పరిగిలో నిర్వహించనున్నారు. హరీశ్వర్‌రెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

పెద్ద కుమారుడు మ హేశ్‌రెడ్డి ప్రస్తుతం పరిగి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. మా జీడిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వ ర్‌రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి కేచంద్రశేఖర్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. పరిగి నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజాభిమానం పొందిన నాయకుడు హరీశ్వర్‌రెడ్డి అని సీఎం కొనియాడారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హరీ శ్వర్‌రెడ్డి కుమారుడు ప్రస్తుత పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి, వారికుటుంబసభ్యులకుసీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నాగ్‌పూర్ నీట మునిగింది

### పాఠశాలలు, కళాశాలలకు సెలవులు

### అర్ధరాత్రి నుంచి ఉదయం 5.30 గంటల వరకు ఏకంగా 106 మిల్లీమీటర్ల వర్షపాతం

మహారాష్ట్ర,సెప్టెంబర్23 : రాత్రి కురిసిన భారీ వర్షానికి మహారాష్ట్ర నాగ్‌పూర్ నీట మునిగింది. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయ మయ్యాయి. వెంటనే రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు లోత ట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అర్ధరాత్రి నుంచి ఉదయం 5.30 గంటల వరకు ఏకంగా 106 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణశాఖ తెలిపింది.భారీ వర్షానికి నాగ్‌పూర్‌ని వరద ముంచెత్తింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోకి వరద ప్రవేశించి కాలనీలన్నీ నీట మునిగాయి. రోడ్లపై మోకాలి లోతు నీరు చేరింది. దీంతో అప్ర మత్తమైన అధికారులు భారీ వర్షం నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. మరోవైపు తాజా పరిస్థితిని సమీక్షిస్తున్నట్టు డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా అంబ జారి సరస్సు పొంగిపొర్లుతున్నట్లు తెలిపారు. దీంతో చుట్టుప క్కల లోతట్టు ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమైనట్లు వెల్లడిం చారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ సహా అధికారుల ందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మరోవైపు వరద సహాయక చర్యల కోసం నగరంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ ఎఫ్ దళాలు మోహరించారు. వరదల్లో చిక్కుకుపోయిన 25 మందిని ఇప్పటి వరకు రక్షించారు. ఎడతెరిపి లేకుండా వర్షా లు కురుస్తుండటంతో అత్యవసర పనులుంటే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలను అధికారులు హెచ్చరించారు.

# నిర్మల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.50కోట్ల యూఎఫ్ఐడీసీ నిధులు

### పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తాం: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్,సెప్టెంబర్23 : నిర్మల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం రూ.50కోట్ల యూఎఫ్ఐడీసీ నిధులు విడుదల చేసిందని, ఈ నిధులతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. పట్టణానికి రూ.50కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ప్రజల తరఫున మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ అడిగిన వెంటనే నిర్మల్ అభివృద్ధికి రూ.50కోట్ల నిధులను కేటాయించారన్నారు. పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేక నిధులు అభివృద్ధికి ఎంతో ఊతమిస్తాయని, సమగ్ర ప్రణాళికతో నిధులను సద్వినియోగం చేసుకుంటామన్నారు. నిధులతో ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించడంతో పాటు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రతి వార్డుకు సీసీ రోడ్డు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, పార్కులు, ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిధులతో అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తామని వివరించారు. ఈ సీసీ రోడ్లు, డ్రైన్లు, రూ.5 కోట్లతో నూతన పురపాలక భవన నిర్మాణం, రూ.4కోట్లతో ఎన్టీఆర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం అండ్ మల్టిపర్పస్ హాల్, రూ.2 కోట్లతో ధర్మసాగర్ చెరువు వద్ద మురుగు నీటి శుద్ధీకరణ, సీసీ రోడ్ల నిర్మాణం, కూడళ్ల అభివృద్ధి, సైక్లింగ్ ట్రాక్, సామాజిక భవనాలు, స్మశాన వాటికలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.

## అమెరికా, ప్రపంచానికి చైనా ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

బెదిరించి ఆసియా వెలుపల ఆధిపత్యం చెయగల భారీ అత్యాధునిక మిలిటరీని నిర్మిస్తున్నారని ఆమె హెచ్చరించారు. అమెరికా గగనతలంలోకి బెలూన్లను పంపి గూఢచర్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీని తర్వాత ఆమె ఆర్థిక ప్రణాళికను పంచుకున్నారు. మధ్య తరగతి ప్రజలకు నిజమైన ఆర్థిక స్వేచ్ఛను అందించడానికి కృషి చేస్తానని అన్నారు. మీ డబ్బును మీను మెరుగ్గా ఉపయోగించుకోవచ్చని, మీరందరూ మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఫెడరల్ గ్యాస్, డిజిల్ పన్నును పూర్తిగా తొలగిస్తామని, దాని వల్ల రికార్డు స్థాయి గ్యాస్ ధరలతో పోరాడుతున్న కుటుంబాలకు మేలు కలుగుతుందని చెప్పారు. తాను దేశాధ్యక్షురాలిని అయితే శ్రామిక కుటుంబాలకు ఆదాయ పన్ను తగ్గిస్తానని హామీ ఇచ్చారు. బైడెన్ చేపట్టిన 500 బిలియన్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ సబ్సిడీని తొలగిస్తామని, దీంతో శత్రుదేశాలకు మన దేశం నుంచి ఆర్థిక ద్వారాలు మూసుకుపోతాయని అన్నారు.

## అభిప్రాయలు తీసుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

తెలిసింది. కమిటీలో కాంగ్రెస్ అధీర్ రంజన్ చౌదరి పేరును కేంద్రం సిఫార్సు చేసినా.. తాను ఉండబోనని ఆయన చెప్పారు. కమిటీ స్వతంత్రంగా కాక.. కేంద్రం చెప్పినట్లే వింటుందని అనుమానం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలసాధ్యానికి అవసరమయ్యే రాజ్యాంగ సవరణలు, వాటికి రాష్ట్రాల అంగీకారం అవసరమా.. ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యంకాకపోతే.. కాలవ్యవధులపై సిఫార్సులు వంటి పనులను కేంద్రం.. కమిటీకి నిర్దేశించింది. వీటితోపాటు జమిలి ఎన్నికలకు పెద్దమొత్తంలో అవసరమయ్యే ఎన్నికల పరికరాలపై నివేదిక ఇవ్వాలని సూచించింది. 1952 నుంచి కొన్నేళ్లు ఒకేసారి దేశమంతా ఎన్నికలు నిర్వహించి మధ్యలో ఆ పద్ధతి మారడాన్ని తెలుసుకున్న కేంద్రం.. అలాంటిది మళ్లీ పునరావృతం కాకుండా ఏం చేయాలో చెప్పాలని కమిటీకి సూచించింది. 'ఒకే దేశం- ఒకే ఎన్నికలు' నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు .. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మంది నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది కేంద్రం. ఈ కమిటీలో అధికార, ప్రతిపక్ష నేతలతో పాటు.. శాసన, న్యాయ, ఆర్థిక నిపుణులకు స్థానం కల్పించింది. రామ్?నాథ్? కోవింద్?తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి, రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్?కే సింగ్, సీనియర్ అడ్వొకేట్ హరీశ్ సాల్వే, లోక్?సభ మాజీ సెక్రటరీ జనరల్ డాక్టర్ సుభాశ్ సీ కశ్యప్, మాజీ చీఫ్? విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి ఉన్నారు.

## అసంతృప్తులకు బుజ్జగింపులు..ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

స్టేషన్ ఘన్‌పూర్ ఒకటి. ఇక్కడ సీటు కోసం రాజయ్య, కడియం శ్రీహరి పోటీ పడ్డారు. అయితే బీఆర్ఎస్ అధిష్ఠానం మాత్రం కడియం శ్రీహరికి ఓకే చెప్పింది. ఆయనకే సీటు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. అంతే రాజయ్య ఒక్కసారిగా ఉగ్రడుయ్యారు. ఆయన తన ఆవేదన చెప్పుకున్నారే తప్ప ఎక్కడా పార్టీని కానీ, అధినాయకత్వంపై కానీ విమర్శలు చేయలేదు. కచ్చితంగా కేసీఆర్ తన ఆవేదన గుర్తిస్తారని పిలిచి మాట్లాడతారని అప్పుడు తన అభ్యంతరాలను చెబుతానంటూ రాజయ్య చెప్పేవాళ్లు. స్టేషన్ ఘన్‌పూర్ లాంటి ప్రాంతంలో అసంతృప్తి ఉంటే ప్రమాదమని గ్రహించిన అధినాయకత్వం వారితో చర్చించేందుకు నిర్ణయించింది. మంత్రి కేటీఆర్ స్టేషన్ ఘన్‌పూర్ లీడర్లు పిలిచి మాట్లాడారు. ప్రగతి భవన్‌లో కేటీఆర్‌తో జరిగిన చర్చల్లో ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరయ్యారు. వీరితోపాటు మరో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాజయ్యకు సముచిత స్థానం కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. కేటీఆర్ భరోసాతో వెనక్కి తగ్గిన రాజయ్య వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయనకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విభేదాలు మరచిపోయి తనకు సపోర్ట్ చేయడానికి అంగీకరించిన రాజయ్యకు కడియం శ్రీహరి థాంక్స్ చెప్పారు. అంతా కలిసి ఫొటో దిగారు. ఉప్పునిప్పులా ఉండే ఇద్దరు ప్రత్యర్థులు ఒకే ఫ్రేమ్‌లో చూసిన బీఆర్ఎస్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజయ్య, కడియం ఒకటైన వేళ కచ్చితంగా ఆ సీటు గెలుచుకుంటామని ధీమాతో ఉన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

20 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు పనిచేయబోతున్నాయని, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అడ్రస్ మార్పుల ఫిర్యాదులు వచ్చాయన్న ఆయన.. వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు.తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర సీఈఓ వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఇప్పటివరకూ కొత్తగా 15 లక్షల మందిని ఓటర్ల జాబితాలో చేర్చామని చెప్పారు. అదే సమయంలో రాష్ట్రంలో 3.38 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు చెప్పారు. థర్డ్ జెండర్ లను, 80 ఏళ్లు పైబడిన వృద్ధులను, పీడబ్ల్యూడీలను గుర్తిస్తున్నామని చెప్పారు. ఈసీ ఆదేశాల మేరకు పీడబ్ల్యూడీలను లక్ష మందికి పైగా ఇటీవల గుర్తించినట్లు తెలిపారు. ఇంటి నుంచి ఓటింగ్ వేసే వారిని గుర్తించి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈసీ అధికారులు, పరిశీలకులు త్వరలో జిల్లాల్లో పర్యటిస్తారు. రాజకీయ పార్టీలతో, కలెక్టర్లు, ఎస్పీలతో, సీఎస్ తో ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. అయితే నిర్ణీత సమయానికి ఎన్నికల షెడ్యూల్ రాకపోతే, వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందని పలు పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ సీఈఓ వికాస్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రణాళికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర అధికారులకు ఇదివరకే మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు అక్టోబర్ 3 తేదీ నుంచి 5వ తేదీ వరకు ఈసీ టీమ్ రాష్ట్రానికి రానుంది. త్వరలోనే పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో కమిషనర్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఆయా రాష్ట్రాల్లో ఏర్పాట్లను సమీక్షించనున్నారు. ఇందులో భాగంగానే సీఈసీ తెలంగాణలో తాత్కాలిక పర్యటన తేదీలను రాష్ట్ర అధికారులకు పంపింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితా నుంచి పోలింగ్ కేంద్రాలు, పోలీసు బందోబస్తు, బోగస్ ఓటర్ల ఏరివేతపై పనిచేస్తున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఏపీ సిరీస్ తో 13 నుంచి 14 అంకెలతో ఉన్న ఓటరు గుర్తింపు కార్డులను అధికారులు గుర్తించారు. దేశవ్యాప్తంగా ఓటరు కార్డు సంఖ్య 10 అంకెలకు తగ్గించడం తెలిసిందే. రాష్ట్రంలోని 47 లక్షల 22 వేల మంది ఓటర్ల కార్డు నంబర్లు మారగా, నూతన ఫొటో ఓటరు కార్డులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని కొత్త కార్డులను పొందవచ్చు అని తెలిపారు.

# రాష్ట్రంలో 36 వేల కోట్ల రైతు రుణమాఫీ

### రైతుబంధు పథకంతో రైతులకు ఆర్థిక భరోసా

### అంక్సాపూర్ లో 13 కోట్ల విలువైన అభివృద్ధి

### పలు పనులకు మంత్రి వేముల శంకుస్థాపన



నిజామాబాద్,సెప్టెంబర్23 : తెలంగాణలో వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కేవలం ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో 13 కోట్ల విలువగల పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో, బాణాసంచాకాల్చి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో 36 వేల కోట్ల రైతు రుణమాఫీ ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇంత సాహసం చేయలేదని అన్నారు. రైతుబంధు లాంటి పథకంతో రైతులకు ఆర్థిక భరోసా ఇయ్యాలన్న కనీస ఆలోచన ఏ నాయకుడు చేయలేదని మంత్రి వేముల అన్నారు. కానీ ఇప్పుడు మేము కేసీఆర్ కంటే ఎక్కువ చేస్తామంటూ కాంగ్రెస్ వాళ్లు అఠ్రాసు పాట తీరుగా పథకాలు ప్రకటిస్తున్నారని, కాంగ్రెస్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌వి గట్టి చేతలు కాంగ్రెస్‌వి ఉట్టి మాటలని, రామ-రావణ యుద్ధంలో మిగిలిన రాక్షసులు కొంత మంది మనిషి రూపంలో గ్రామాల్లో ఇంకా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కథ కూడా ఎంపీ అర్వింద్ బాండ్ పేపర్ లాంటి ఉత్తి మాటే అని విమర్శించారు. గ్రామంలోని సంత మల్లన్న దేవాలయాన్ని సందర్శించి మల్లన్నకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఇల వేల్పు అయిన మల్లన్నకు సాష్టాంగ నమస్కారం చేశారు. అనంతరం సంత మల్లన్న దేవాలయం షెడ్ నిర్మాణానికి, సంతమల్లన్న దేవాలయం గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణానికి, అంక్సాపూర్ నుంచి వేల్పూర్ డబుల్ లైన్ రోడ్డు నిర్మాణ పనులకు , అంక్సాపూర్ నుంచి వడ్డెర కాలనీ వయా సంత మల్లన్న రోడ్డు నిర్మాణ పనులకు హెల్త్ సబ్ సెంటర్ పనులకు, పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులకు , హనుమాన్ దేవాలయం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఆ తర్వాత గ్రామ ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. అంక్సాపూర్ గ్రామ అభివృద్ధి చూస్తుంటే మనసుకు ఎంతో ఆనందం కలుగుతున్నదని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తాను చిన్నప్పుడు సైకిల్ మీద తిరిగిన మట్టి రోడ్డు ఎమ్మెల్యే అయ్యాక డాంబర్ రోడ్డు అయ్యిందని, ఇప్పుడు డబుల్ రోడ్డు అవుతుందని అన్నారు. అంక్సా పూర్ సట్టి తీర్థాలకు ఎడ్ల కచ్చురం మీద వచ్చి మూడు రోజుల పాటు ఇక్కడే తన మేనత్త ఇంట్లో ఉండేవాడినని అప్పటి జ్ఞాపకాలను ఆయన నెమరు వేసుకున్నారు. ఒకప్పటి అంక్సాపూర్‌ను, ఇప్పటి అంక్సాపూర్ గ్రామాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తి కలుగుతుందని, ఇంతకు మించిన ఆత్మ తృప్తి మరోటి ఉండదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఒక్క గ్రామంలోనే 39 కోట్ల అభివృద్ధి చేశామని, 750 మందికి 11 కోట్ల రూపాయల పెన్షన్లు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. సొంత జాగ ఉండి ఇండ్లు లేని అర్హులైన పేదలకు విడతల వారీగా, నిరంతరాయంగా గృహ లక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ తోనే తెలంగాణ పల్లెల్లో అసాధారణ అభివృద్ధి సాధ్యమయ్యిందని, కాళేశ్వరం నీళ్లతో ఊర చెరువులు కళకళ లాడుతున్నాయని అన్నారు. అభివృద్ధి, పాడి పంటలు, కుల వృత్తులకు చేయూతతో గ్రామాలు సంబురాలు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సంపద సృష్టించి పేదలకు పంచుతున్నాడని చెప్పారు. ఓట్ల కోసం మాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, గోస పడ్డ జీవితాల్లో వెలుగులు నింపిన కేసిఆర్‌కు తోడుగా నిలబడాలని మంత్రి వేముల పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్డీవో వినోద్ కుమార్, ఏసీపీ జగదీష్ చందర్, పలువురు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డిపై విపక్షాలవి దుష్ప్రచారం

- ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు వారంతా విశ్వ ప్రయత్నాలు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్ 23(ఆర్ఎన్ఏ): పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై విపక్షాలవి దుష్ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్? రెడ్డి మండిపడ్డారు. జెక్ట్?ను అడ్డుకునేందుకు వారంతా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. తక్కువ ముంపుతో.. ఎక్కువ ప్రయోజనం కలిగేలా ముఖ్యమంత్రి కేసీఆర్? దృష్టి పెట్టారని తెలిపారు. ఎటువంటి నీటి లభ్యతలేని 6 టీఎంసీల జూరాల ప్రాజెక్టు కింద ఆయకట్టు సహా బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఆయకట్టుతో పాటు తాగు నీటి అవసరాలతో కలిపి 5.50 లక్షల ఎకరాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఇది గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్.. 216 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకు నీటిని తోడుకోవడానికి నిర్ణయించుకున్నామని చెప్పారు. విపక్షాలు ముందు జూరాల నుంచి మొదలుపెట్టాలని వాదించారు.. తర్వాత అటవీ ప్రాంతమని ఫిర్యాదులు చేశారని ఆక్షేపించారు. ఆ తర్వాత పర్యావరణం దెబ్బతింటుందని గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదులు చేశారని గుర్తు చేశారు. రైతుల పేరిట వివిధ రూపాల్లో కేసులు వేయించారని విమర్శించారు. అన్ని రకాల విఘ్నాలు దాటుకుని పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు లో మొదటి పంపు ప్రారంభించగానే ఇప్పుడు ఒక పంపుతో ఎలా మొదలు పెడతారని కొత్త రాగం ఎత్తుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ప్రాజెక్టు పరిధిలో ప్రతిపాదించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద 32 గ్రామాలు, 85 వేల ఎకరాల సేకరణ ఉందని, రీ డిజైన్ చేసిన ఈ ఎత్తిపోతల పథకంలో కేవలం 27 వేల ఎకరాల భూసేకరణ, 3 పెద్ద గ్రామాలు, 8 చిన్న తండాలు మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. తక్కువ ముంపుతో ఎక్కువ ప్రయోజనంపై సీఎం కేసీఅర్ దృష్టి పెట్టారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వ పనులు ఆగవు.. పిల్లి శాపాలకు ఉట్లు తెగవు అని హితవు పలికారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఏమైనా అవరోధాలు, లోపాలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. తెలంగాణ ఎత్తిపోతల పథకాలు అన్నీ ప్రభుత్వ సలహాదారు పెంటారెడ్డి నేతృత్వంలో పనులు నడుస్తున్న దృష్ట్యా ఇప్పటి వరకు దాదాపు 250 పైగా మోటార్లు బిగించామని తెలిపారు. రాష్ట్రం గర్వించదగిన ఇంజినీరు పెంటారెడ్డిపై కూడా వీరు బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో కూడా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక్క పంపునే ప్రారంభించారన్న ప్రాథమిక విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. మిగతా పంపులన్నీ తెలంగాణ ఏర్పాటైన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోనే పూర్తి చేసుకున్నామని తెలిపారు. 60 ఏళ్లలో నష్టపోయిన పాలమూరు జిల్లా నాయకత్వంలో నిలదొక్కుకుంటుందని మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు

- చంద్రబాబు అరెస్ట్ అరాచాకానికి పరాకాష్ట
- టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్

విజయవాడ,సెప్టెంబర్23 : రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు జరుగుతుందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్ వ్యాఖ్యలు చేశారు. బాబు అరెస్ట్ అరాచాకానికి పరాకాష్ట అన్నారు. కక్షపూరిత రాజకీయాలు చెల్లవని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. శనివారం జైభీం భారత్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పట్టాభి మాట్లాడుతూ... స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి ప్రభుత్వం అసత్యాలు చెబుతోందని మండిపడ్డారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం పెట్టి దళితులను మేలు చేస్తున్నట్లు మాయ చేస్తున్నారన్నారు.వాస్తవాలు ప్రజలకు చెప్పాలనే 40 డాక్యుమెంట్లను తాము ప్రజల ముందు ఉంచామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక వెబ్ సైట్ కూడా తీసుకువచ్చామన్నారు. జగన్ నేడు 10వ బెయిల్ వార్షికోత్సవం జరుపుకుంటున్నారని.. నేటి సమావేశంలో జగన్ బెయిల్ వార్షికోత్సవంపై తీర్మానం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లిన వ్యక్తి నేడు అవినీతిపై నీతులు చెబుతున్నారన్నారు. గత నాలుగేళ్ల జగన్ చేయని స్కామ్స్ లేవన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై సీబీఐ దర్యాప్తు చేయాలని గోదావరి ఒడ్డున ఉన్న ఒక స్వయం ప్రకటిత మేధావి అడుగుతున్నారని ఆయన తెలిపారు. ౼ాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, దాడులు ఆ మేధావికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతి చేస్తే నాలుగున్నరేళ్లు ఏం చేశారని అడిగారు. చంద్రబాబును ఎదుర్కోలేక ప్రజల నుంచి ఆయనను దూరం చేయాలనే అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రాజకీయాల్లో జగన్ పాత్ర స్పైడర్ సినిమాలో విలన్ పాత్ర అని అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినా ఒకవైపు న్యాయ పోరాటం చేస్తూనే మరొకవైపు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో టీడీపీ తప్పకుండా పెద్దన్న పాత్ర పోషిస్తుందని తెలిపారు. చంద్రబాబు అరెస్టను అన్ని పార్టీల నాయకులు ఖండించారన్నారు. నాలుగేళ్ళ నుంచి న్యాయస్థానికి హాజరుకాకుండా పారిపోతున్న వ్యక్తి జగన్ అని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర భవిష్యత్ కోసం నారా, నందమూరి కుటుంబాలు పోరాటానికి సిద్ధంగా ఉన్నాయని కొమ్మారెడ్డి పట్టాభి స్పష్టం చేశారు.

## 6 గంటల పాటు నవదీప్‌పై ప్రశ్నల వర్షం..!

- రామ్‌చందర్‌తో లింకులపై ఆరా
- డ్రగ్స్ తీసుకోలేదన్న నటుడు నవదీప్
- రామ్‌చందర్‌తో పరిచయం మాత్రమే ఉందని వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్ 23 : మాదాపూర్ డ్రగ్స్ కేసులో సినీనటుడు నవదీప్ నార్కోటిక్స్ పోలీసుల విచారణ ముగిసింది. మత్తు పదార్థాలు విక్రయించే రామ్‌చందర్‌తో ఉన్న లింకులపై ప్రధానంగా ఆరా తీసినట్లు సమాచారం. సుమారు 6 గంటల పాటు నవదీప్‌ను విచారించారు. తానెప్పుడూ.. ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదని నటుడు నవదీప్ స్పష్టం చేశారు. ఏపీలోని వైజాగ్‌కు చెందిన రామ్‌చందర్‌తో పరిచయం మాత్రమే ఉందని.. అతనితో ఎలాంటి డ్రగ్స్ కొనుగోలు చేయలేదని తెలిపారు. హైదరాబాద్ సీసీఎస్‌లో నార్కోటిక్ అధికారుల ముందు విచారణకు హాజరైన అనంతరం బయటకు వచ్చిన నవదీప్ ఈ మేరకు వెల్లడించారు. డ్రగ్స్ కేసులో తనకు నోటీసులు ఇచ్చినందున విచారణకు వచ్చినట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో సీపీ సీవీ ఆనంద్, ఎస్పీ సునీతా రెడ్డి నేతృత్వంలో నార్కోటిక్ బృందాలు బాగా పని చేస్తున్నాయని కితాబిచ్చారు. గతంలో ఒక పబ్‌ను నిర్వహించినందుకు పిలిచి విచారించారని.. గతంలో సిట్, ఈడీ విచారించిందని, ఇప్పుడు తెలంగాణ నార్కోటిక్ పోలీసులు విచారిస్తున్నారని వివరించారు. నార్కోటిక్ అధికారులు అడిగిన అన్ని వివరాలకు సమాధానాలు ఇచ్చానని.. అవసరం ఉంటే మళ్లీ పిలుస్తామని చెప్పారని స్పష్టం చేశారు. నేనెప్పుడూ.. ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదు. రామ్‌చందర్‌తో నాకు పరిచయం మాత్రమే ఉంది. అతనితో ఎలాంటి డ్రగ్స్ కొనుగోలు చేయలేదు. డ్రగ్స్ కేసులో నాకు నోటీసులు ఇచ్చినందున విచారణకు వచ్చాను. డ్రగ్స్ కేసులో సీపీ సీవీ ఆనంద్, ఎస్పీ సునీతా రెడ్డి నేతృత్వంలో నార్కోటిక్ బృందాలు బాగా పని చేస్తున్నాయి. గతంలో ఒక పబ్‌ను నిర్వహించినందుకు పిలిచి విచారించారు. గతంలో సిట్, ఈడీ విచారించింది. ఇప్పుడు తెలంగాణ నార్కోటిక్ పోలీసులు విచారిస్తున్నారు. నార్కోటిక్ అధికారులు అడిగిన అన్ని వివరాలకు సమాధానాలు ఇచ్చాను. అవసరం ఉంటే మళ్లీ పిలుస్తామని చెప్పారని అన్నారు. అతని నుంచి ఎలాంటి డ్రగ్స్ కొనలేదు అవసరమైతే మళ్లీ పిలుస్తామన్నారు ఇదిలా ఉండగా.. నవదీప్‌ను సుమారు 6 గంటల పాటు విచారించిన నార్కోటిక్ బ్యూరో అధికారులు.. ఆయన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాల్ లిస్ట్ ముందుంచి.. నవదీప్ నుంచి పలు సమాచారం రాబట్టారు. మరోవైపు.. వాట్సాప్ చాటింగ్‌ను రిట్రీవ్ చేయనున్న అధికారులు.. డాటా అందిన తర్వాత మరోసారి నవదీప్‌ను విచారించే అవకాశం ఉంది. ముందస్తు బెయిల్ కోసం పిటిషన్..: ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం నవదీప్ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. ఈ నెల 19 వరకు అరెస్ట్ చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలంటూ పోలీసులను ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో నవదీప్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ నార్కోటిక్ పోలీసులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం మరోసారి విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. నవదీప్‌కు 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులను ఆదేశించింది. విచారణకు సహకరించాలని హీరో నవదీప్‌కు సూచించింది. ఈ మేరకు నవదీప్ నేడు నార్కోటిక్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు.

## అధికారంలోకి రాగానే లెక్కలు తేలుస్తాం

- నారా భువనేశ్వరి.. బ్రహ్మణిలకు సునీత పరామర్శ

రాజమహేంద్రవరం,సెప్టెంబర్23 : తెలుగుదేశం అధికారంలోకి రాగానే వైసీపీ నేతల లెక్కలు తేల్చుతామని మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరించారు. నారా భువనేశ్వరి.. బ్రహ్మణిని మాజీ మంత్రి పరిటాల సునీత శనివారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా సునీత మీడియాతో మాట్లాడుతూ.. 'వైసీపీ పార్టీ నేతలు చేసిన అవినీతి అంతా బయటకు తీస్తాం. అప్పుడు జైళ్లు కూడా సరిపోవేమో. చంద్రబాబు ఏ నేరం చేయలేదు. చంద్రబాబు అరెస్టు అక్రమం. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారు. రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టారు. టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జగన్ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలపై అంతకంతకు బదులు తీర్చుకుంటాం. తెలుగుదేశం పార్టీ నేతలు క్యాడర్ ధైర్యంగా ఈ సంక్షోభంపై పోరాడాలని సునీత పేర్కొన్నారు.

## నేడు 9 వందేభారత్ రైళ్లకు ప్రధాని శ్రీకారం

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్న మోడీ

హైదరాబాద్,సెప్టెంబర్ 23 : భారత రైల్వేలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సెమీ హైస్పీడు రైళ్ల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. నేడు ప్రధాని నరేంద్రమోడీ 11 రాష్ట్రాలకు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 9 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఈ రాష్ట్రాల్లోని మతపరమైన, పర్యాటక ప్రాంతాలను ఈ రైళ్లు కలపనున్నాయి. రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బీహార్, పశ్చిమ బెంగాల్, కేరళ, ఒడిశా, జార?ండ్ మరియు గుజరాత్ రాష్ట్రాల్లో ప్రయాణికులు మరింత వేగంగా గమ్యస్థానాలకు చేరేందుకు కొత్తగా ప్రారంభించే వందేభారత్ రైళ్లు సహాయపడనున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు. రైల్వేలో ఆధునాతన ఫీచర్లను జోడించడంతో పాటు ప్రయాణికులను తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేర్చేందుకు భారత్ రైల్వే వందే భారత్ రైళ్లను తీసుకువచ్చింది. ప్రస్తుతం రూర్కెలా-భువనేశ్వర్, కాసర్ గోడ్-తిరువనంతపురం మార్గాల్లో ఇప్పుడున్న వేగవంతమైన రైళ్లతో పోలిస్తే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ మూడు గంటలు ముందుగానే ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతాయి. హైదరాబాద్-బెంగళూర్ మధ్య ప్రయాణ కాలాన్ని 2.5 గంటలు తగ్గిస్తుంది. తిరునెల్వేలి-మధురై-చెన్నై మధ్య 2 గంటల సమయం ఆదా అవుతుంది. పూరీ, భువనేవ్వర్, మధురై, తిరునల్వేలి, విజయవాడ, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలు, దర్శనీయ ప్రదేశాలకు మంచి కనెక్టివిటీ అందిస్తుంది.

# విదేశాంగ విధానంలో భారత్ ధృఢవైఖరి !

విదేశాంగ విధానంలో భారత్ ఇప్పుడు ధృడమైన వైఖరిని అవలంబిస్తోంది. దేశం ఏదైనా తన విధానంలో స్పష్టమైన వైఖరిని ప్రదర్శిస్తోంది. చైనా కావచ్చు, పాకిస్థాన్ కావచ్చు, రష్యా, అమెరికా ఇలా దేశం ఏదైనా తనకంటూ ఓ విధానం ఉందని ముందుకు వెళుతున్న తీరు కారణంగానే ప్రపంచ దేశాల్లో భారత్‌కు ప్రత్యేక మైన గౌరవం, అభిమానం దక్కింది. మోడీ ప్రధాని అయ్యాక వివిధ దేశాలతో పాటు, ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నిక్కచ్చి విదేశాంగ విధానం అవలంబిస్తున్నారు. ప్రపంచ దేశాలకు అవసరమైన సందర్భాల్లో తోడ్పాటు అందించడమే గాకుండా భారత్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నది. జి20 సమావేశాలను ఉన్నతంగా నిర్వహించడమే గాకుండా.. వసుధైక కుటుంబ విధానం మన దని ప్రకటించారు. అలాగే ఏ దేశ అంతర్గ వ్యవహారాల్లోనూ తలదూర్చ కుండా.. సమాన దూరం పాటిస్తున్నారు. ఈ క్రమంలో చైనా విషయం లో కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా కఠినంగా వ్యవహరించి, సరిహద్దు సమస్యలపై కఠినంగా సమాధానం చెబుతున్నారు. ఉగ్రవాదం విషయంలో పాక్‌ను ప్రపంచంలో ఏకాకి చేయడంలో విజయం సాధించారు. తాజాగా కెనడా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం, ఉగ్రవాదుల హత్యను భారత్‌కు అంటగట్టి లబ్ది పొందాలన్న కెనాడా ప్రధాని ట్రుడో చేసిన ప్రయత్నాలను మొగ్గలోనే తుంచి వేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడాన్ని నిలదీసింది. భారత్‌కు కెనడా వీసాలను నిలిపివేసింది. ఈ క్రమంలో భారత్ కెనడా మధ్య రగులుకున్న చిచ్చు ఇప్పట్లో చల్లారేలా లేదు. కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాది హర్‌ప్రీత్ సింగ్ నిజ్జర్ హత్య సంచలనం సృష్టించింది. ఈ హత్య వెనకాల భారత హస్తం ఉందని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఈ వాదం మొదలైంది. రోజురోజుకీ మాటల యుద్ధం ముదురు తోంది. కెనడా ఆరోపణల్ని తీవ్రంగా ఖండిస్తోంది భారత్. అయితే భారత్ కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగ్గానే ఉన్నాయి. రెండు దేశాలూ వాణిజ్యంలో పరస్పరం సహకరించుకుంటున్నాయి. ఇంత కీలకమైన బంధాన్ని కాదనుకుని మరీ జస్టిన్ ట్రూడో సిక్కులకు మద్దతునిస్తున్నారంటే అది స్వలాభం కోసమే. అక్కడ సిక్కుల జనాభా ఎక్కువ. అంతే కాదు. ఓ పార్టీ అధికారంలోకి రావాలంటే సిక్కుల మద్దతు లేకుండా అది కుదరదు. ఆ కమ్యూనిటీ. అంతగా అక్కడ ప్రభావం చూపిస్తోంది. కెనడా జనాభా లెక్కల ప్రకారం.. 2006-16 మధ్య కాలంలో అక్కడ సిక్కుల సంఖ్య భారీగా పెరిగింది. 2021 జనాభా లెక్కల ఆధారంగా చూస్తే ప్రస్తుతం కెనడాలో 7 లక్షల 70 వేల మంది సిక్కులున్నారు. భారత్‌లో కాకుండా బయట దేశాల్లో ఇంత సిక్కుల జనాభా ఉన్నది ఒక్క కెనడాలోనే. భారత్‌లో సిక్కుల జనాభా 2 కోట్ల 20 లక్షలు. ఇండియా జనాభాలో వీరి సంఖ్య 1.7శాతం కాగా..కెనడాలో మాత్రం ఇది 2.1శాతంగా ఉంది. ఈ లెక్కలే చెబుతున్నాయి అక్కడ సిక్కులు ఎంతగా పాతుకుపోయారో. అందుకే...అక్కడి రాజకీయ పార్టీలు వాళ్లకు అంతగా ప్రాధాన్యం ఇస్తాయి. భారత వ్యతిరేక ఎజెండాతో అక్కడ సిక్కు సంస్థలు పని చేస్తున్నాయని భారత్ ఇప్పటికే రిపోర్ట్ చేసింది. అయినా ట్రూడో పట్టించుకోవడం లేదు. సిక్కుల ఓటు బ్యాంకు కోల్పోకుండా జాగ్రత్త పడుతు న్నారు. భారత్, కెనడా మధ్య వాణిజ్య బంధం గట్టిగానే ఉంది. 2022 నాటికి ఈ రెండింటి మధ్య వాణిజ్య విలువ 8 బిలియన్ డాలర్లకు చేరుకుంది.కెనడా నుంచి భారత్ పప్పు దినుసులను దిగుమతి చేసుకుంటోంది. వీటితో పాటు బొగ్గు, ఇటుకలు, ఫర్టిలైజర్స్‌నీ దిగుమతి చేసుకుంటోంది. ఇటు ఇండియా వస్తువులతో పాటు క్లాతింగ్ ఐటమ్స్, ఇంజనీరింగ్ ప్రొడక్ట్స్, ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను కెనడాకు ఎగుమతి చేస్తోంది. కెనడా ఎకానమీలో భారత్ వాటా చాలానే ఉంది. ఐటీ దిగ్గజ సంస్థలు కెనడాలో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. భారత్‌లోనూ దాదాపు 600 కెనడా కంపెనీలు ఉన్నాయి. భారతీయ విద్యార్థులూ లక్షల సంఖ్యలో కెనడాలో చదువుకోడానికి వెళ్తున్నారు. మొత్తంగా చూస్తే...రెండు దేశాలకూ ఒకరి అవసరం మరొకరికి ఉంది. ఈ మైత్రిని కాదనుకుని ట్రూడో సిక్కులకు మద్దతునిస్తున్నారు. పరోక్షంగా ఖలిస్థాన్ వేర్పాటువాదానికి మద్దతునిస్తున్నట్టేనన్న వాదన వినిపిస్తోంది. తమ సమస్యలను పట్టించుకోక పోవడం భారత్‌కి తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది. ఇదిలావుంటే భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై కెనెడా ప్రజలు ఓటర్లు అసంతృప్తితో ఉన్నట్టు ఓ సర్వేలో వెల్లడైంది. ఆయన పాపులారిటీ దారుణంగా పడిపోయినట్టు స్పష్టం చేసింది. ఓ సర్వేలో ప్రధానిగా జస్టిన్ ట్రూడోని కాదనుకుంటున్న వాళ్లే ఎక్కువగా ఉన్నారు. ఈ ప్రధాని రేసులో ఉన్న ప్రతిపక్ష నేత పియెర్రే పొయిలెవ్రేకే 40శాతం మంది మద్దతు పలికారు. పొయిలెవ్రేనే ప్రధానిగా ఉండాలని ఓటు వేశారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించినా ఆయన 39శాతం ఓట్లు పడతాయని ఈ సర్వే స్పష్టం చేసింది. 2015లో కెనడా ప్రధానిగా ఎన్నికయ్యారు ట్రూడో. లిబెరల్ పార్టీకి ప్రస్తుతం ఆయనే నేతృత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ట్రూడోకి కేవలం 30శాతం ఓట్లు మాత్రమే పోల్ అయ్యే అవకాశముందని సర్వే తెలిపింది. ఇదంతా కూడా భారత్‌పై వ్యతిరేకతతోనే వచ్చిన పరిణామంగా చూడాలి. ఖలిస్థాన్ ఉద్యమంపై మెతక వైఖరితో ఉంటున్నారని ట్రూడోపై ఆరోపణలు వస్తున్నాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరు చెప్పి అల్లర్లు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదన్న అసహనం కెనడా ప్రజల్లో ఉన్నట్టు సర్వేలో వెల్లడైంది. సిక్కుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన ట్రుడో ఖలిస్థాన్ ఉద్యమంపై చర్యలు తీసుకునే అవకాశాలే కనిపించడం లేదు. ఆ ఓటు బ్యాంకుని కాపాడుకోవడం కోసం మౌనంగా ఉండి పోతున్నారు. పైగా భారత్‌పై నిందలు వేస్తున్నారు. అయితే ఇది భారత్ విషయంలో వ్యతిరే కతను పెంచింది. దీనిని ముందుగానే పసిగట్టిన భారత్ కెనడాకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఖలిస్థాన్ వేర్పాటు వాదులు ఎక్కడ ఉన్నా సహించేది లేదన్న గట్టి సందేశం ఇవ్వడం ద్వారా భారత్ తన ధృడవైఖరిని చెప్పింది. ఇక దేశం ఏదైనా భారత్ వ్యతిరేక వైఖరిని అవలంబించే వారికి ఇదే సమాధానం అనికూడా కెనడాకు ఇచ్చిన సమాధానం ద్వారా స్పష్టం చేసింది.

# విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ

**సెప్టెంబర్ 24 ... ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం**

విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించ వలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధి లోనూ, ఉద్యమాల లోనూ విద్యార్థులు పాలు పంచు కుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లాకపటం ఎరగని నిర్మల, సున్నిత మనస్కులు విద్యార్థులు. వారు కూడా సంఘజీవులే, సంఘంలో భాగస్వాములే, సంఘసేవ (%ాశీఎఋశ్రీ ంవతీజఱఎవ%) వారికీ సామాజిక బాధ్యతగా ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. విద్యను ఆర్జించే వయసులోనే యువతీ యువకులలో సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ ను కలిగించేందుకు 'జాతీయ సేవా పథకం' (ఎన్‌ఎస్‌ఎస్) ప్రారంభమైంది.

నిరుపేదల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ, సమాజ సేవ చేసే లక్ష్యంతో జాతిపిత మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా మొదలు పెట్టారు. అప్పటి "విశ్వ విద్యాలయాల నిధుల సంఘం" (యూజీసీ) చైర్మన్ రాధాకృష్ణన్ జాతీయ సేవా పథకాన్ని విద్యా సంస్థలలో ప్రారంభించాలని సూచించారు. 1959 జనవరిలో జరిగిన సీఏబీఈ పాలక మండలి ఆయన సూచనకు ఆమోదం తెలిపింది. 1952లో పంచవర్ష ప్రణాళికలో ప్రతిపాదించబడి, 4వ పంచవర్ష ప్రణాళికలో ప్లానింగ్ కమిషనర్ ద్వారా 5కోట్ల రూపాయలను ఎన్‌ఎస్‌ఎస్ పథకానికి కేటాయించారు. 1958లో అప్పటి ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ దేశంలోని ముఖ్య మంత్రులకు జాతీయ సేవా పథకాన్ని అమలు చేయాలంటూ లేఖలు రాశారు.

ఈ పథకానికి తగిన వ్యూహ రచన చేయాలని కూడా ఆయన కేంద్ర విద్యాశాఖను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 విశ్వ విద్యాలయాలలో సుమారు 40,000 మంది వాలంటీర్లతో అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వి.కె.ఆర్.రావు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 1999 నాటికి ఈ పథకంలో 13,52,000 మంది వాలంటీర్లు ఉన్నారు. 176 విశ్వ విద్యాలయాల పరిధిలో లక్షలాది మంది విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్‌లో సేవలందిస్తున్నారు.




దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లను కళాశాల స్థాయిలో ప్రారంభించారు. లక్షలాది మంది వాలంటీర్లు సమాజ సేవలో భాగస్వాములు అవుతున్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్‌ఎస్‌ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు. మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం, రక్తదాన శిబిరాలు, అక్షరాస్యత వంటి కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు.

సామాజిక కార్యక్రమాల అమలులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకనాడు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.

ఒకవైపు విద్యా వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు సంఘసేవకు విద్యార్థులను సమాయాత్త పరచేదే జాతీయ సేవా పథకం. సామాజిక కార్యక్రమాలపై యువతకు తర్ఫీదునివ్వడమే గాక, వారి సేవలను వినియోగించు కోవడం ఎన్‌ఎస్‌ఎస్‌లో కనిపిస్తుంది. కళాశాల స్థాయిలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగాలకు ప్రిన్సిపాల్ పర్యవేక్షకుడిగా, ఒక అధ్యాపకుడు ప్రోగ్రాం అధికారిగా వ్యవహరిస్తారు. సమాజ సేవ పట్ల ఆసక్తి చూపే విద్యార్థులను ఇందులో చేర్చుకుంటూ, ప్రతి వందమంది విద్యార్థులను ఒక యూనిట్‌గా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూంటారు. రెండు విద్యా సంవత్సరాలలో కనీసం 240 గంటలు సంఘసేవలో పాల్గొనేలా కృషి జరుగుతోంది. భావితరాలకు వారసులైన విద్యార్థులు జట్లుగా పనిచేస్తూ ఐక్యతా భావాన్ని పంచు కుంటారు. సమాజంలో విద్యార్థి తన స్థానాన్ని, గమ్యాన్ని నిర్ణయించు కొనేలా చేయడం ఇందులోని ప్రధాన అంశం. విద్యార్థులు చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో సామాజిక సేవలో పాల్గొనేలా చేయడమే జాతీయ సేవా పథకం ప్రధాన ధ్యేయం. కళాశాల ప్రిన్సిపాల్ నిర్ణయించిన ప్రకారం సమీప ప్రదేశాల్లో ఆలయాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాలలో అపరిశుభ్రతను తొలగించడం, మంచినీటి సౌకర్యాల మెరుగుదలకు శ్రమదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలలో నిర్వహిస్తుంటారు. ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అక్కడి వసతులను గ్రామస్తుల సహకారంతో మెరుగు పరచేందుకు విద్యార్థులు కృషి చేస్తారు.



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

రక్తదానం, ఉత్సవాలలో స్వచ్ఛంద సేవ, అతివృష్టి, అనావృష్టి, వరదలు, తుఫానులు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు విరాళాలు సేకరించి తగు సహాయ సహకారాలను అందించడం కూడా ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాలుగా ఉన్నాయి. అక్షరాస్యతా కార్యక్రమాల అమలులో భాగస్వాములు కావడం, ఆరోగ్య సూత్రాలను బోధించడం, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలను చైతన్య పరచడం వంటి కార్యక్రమాల్లోనూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా విశ్వ విద్యాలయాలు ధ్రువీకరణ పత్రాలను అంద జేస్తాయి. ఉద్యోగ నియామకాలు, ఇతర సందర్భాల్లో ఈ సర్టిఫికెట్ లకు విలువ ఉంటుంది. ఆర్మీ, ఎయిర్ ఫోర్సు, మిలటరీ, నర్సింగ్ సర్వీసులలో, పోలీసు, టెలికాం, సమాచార వ్యవస్థ తదితర విభాగాల్లో నియామకాల సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ సర్టిఫికెట్లు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

'నా కోసం కాదు, నీ కోసమే..' అనే దీక్షా నినాదంతో- సేవలు అందించడమే ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల లక్ష్యం. యువతలో సామాజిక స్పృహను కల్పిస్తూ, వారిని సేవా భావంతో ముందుకు నడిపించడం నిరంతర కార్యక్రమంగా కొనసాగాలి. ఈ లక్ష్యంతో ఏర్పాటైన జాతీయ సేవా పథకం ఎంతోమంది విద్యార్థులను ఆకర్షిస్తోంది. ఈ పథకంలో చేరిన వారు క్రమశిక్షణ, సామాజిక చైతన్యం కలిగి జీవితంలో ముందుకు రాణించే అవకాశం ఉంది.

# అభిమానులకు ప్రపంచకప్ ఫీవర్

## స్పాన్సర్లను బట్టి మారుతున్న కప్ పేరు

ముంబై,సెప్టెంబర్23 : భారత్ వేదికగా ప్రతిష్ఠాత్మక ప్రపంచ కప్ జరగనుంది. ట్రోఫీ కోసం మొత్తం పది జట్లు పోటీ దుతున్నాయి. రోహిత్ శర్మ సారథ్యంలో ఈసారి ఎలాగైనా ప్రపంచ విజేతగా నిలవాలని గట్టిగా కోరుకుంటున్నారు. భారత్ సొంతగడ్డ అనుకూలతతో కప్ కొట్టేసే అవకాశం ఉంది. 2011లో ప్రపంచ కప్ ను సొంతగడ్డపైనే గెలుపొందిన సంగతి తెలిసిందే. 2013 చాంపియన్స్ ట్రోఫీ తప్ప మరెప్పుడూ టీమిండియా ఐసీసీ టోర్నీల్లో నెగ్గలేదు. ఇది పదేళ్లుగా భారత క్రికెట్ అభిమానులను వేధిస్తోన్న అంశం. ఈ సారి ప్రపంచ కప్ లో పది జట్లు తలపడుతున్నా.. సెమీస్ వరకు వెళ్లేవి నాలుగైదు జట్లేనని అంచనా. వీటిలో ఒకటి భారత్ కాగా.. మిగతా మూడు డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్, మాజీ చాంపియన్ ఆస్ట్రేలియా. అయితే, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్ లనూ తక్కువ అంచనా వేయలేం. ఈ ఆరింటిలో సెమీస్ చేరే నాలుగు ఏవనేది కాలమే నిర్ణయిస్తుంది. ఈ ట్రోఫీని ప్రత్యేక కొలతతో రూపొందించారు. ఏ కోణం నుంచి చూసిన ట్రోఫీ ఒకే విధంగా ఉంటుంది. 11 కిలోల బరువు ఉంటుంది. ట్రోఫీ తయారీకి ఐసీసీ 40వేల పౌండ్లు ఖర్చు చేసింది. ప్రస్తుత ధరల ప్రకారం రూ.30,85,320. విజేతగా నిలిచిన జట్టుకు ఈ ట్రోఫీని అందిస్తారు. విజేత పేరును ట్రోఫీ కింద భాగాన ముద్రిస్తారు. ఒరిజినల్ ట్రోఫీని పోలిన నకలును చాంపియన్ జట్టుకు అందజేస్తారు. అసలు ట్రోఫీని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ దుబాయ్‌లోని కార్యాలయంలో ఉంచుతారు. 1999 కప్ కోసం తయారు చేసిన ట్రోఫీనే ఇప్పటకీ ఐసీసీ బహూకరిస్తోంది.ప్రపంచ కప్ చరిత్ర గురించి చెప్పుకొంటే 1975లో తొలిసారి ప్రవేశపెట్టారు. అప్పట్లో ప్రుడెన్షియల్..1975 నుంచి 1983 వరకు మూడు ప్రపంచ కప్ లకు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇచ్చింది. క్రికెట్ పుట్టిల్లు అయిన ఆ దేశం 2019 వరకు ప్రపంచ కప్ గెలవని సంగతి వేరే విషయం. అయితే, తొలి మూడు కప్ లకు ఆతిథ్యం ఇచ్చిన ఇంగ్లిష్ గడ్డపై కప్ పేరును ప్రుడెన్షియల్ పేరిట వ్యవహరించారు. 1975,79 కప్ లను వెస్టిండీస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మూడో కప్ ను మాత్రం కపిల్ డెవిల్స్ గెలుచుకుని చరిత్రను తిరగరాశారు. 1975లో టోర్నీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించినా.. ప్రుడెన్షియల్ కప్ గానే పిలిచారు. స్పాన్సరర్ గా ఉన్నందున ఆ కంపెనీ పేరునే పెట్టారు. ఈ కప్ విజేతకు అందించిన ట్రోఫీ వెండి, బంగారంతో చేశారు. పైన బంగారు పూత పూసిన క్రికెట్ బంతిని ఉంచారు. కాగా, 1979, 1983 ప్రపంచకప్‌లో కూడా ప్రుడెన్షియల్ కంపెనీనే స్పాన్సర్‌గా వ్యవహరించింది. రిలయన్స్ కప్ 1983లో ప్రపంచ కప్ గెలిచిన ఊపులో భారత్ 1987 కప్ నకు ఆతిథ్యం ఇచ్చింది. విశేషం ఏమంటే.. ఇప్పటి దిగ్గజ కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ అప్పటికి ఓ స్థాయిలో ఉంది. ఆ సంస్థనే 1987 ప్రపంచ కప్ టైటిల్ స్పాన్సర్ షిప్ గెలుచుకుంది. దీంతో రిలయన్స్ గా పిలిచారు. వెండి, బంగారంతో కప్ ను రూపొందించారు. క్రికెట్ బాల్ ను ట్రోఫీలో ఉంచారు. ఈ కప్ లో తొలిసారి ఆస్ట్రేలియా విజేతగా ఆవిర్భవించింది. ఆస్ట్రేలియా లో బెన్సన్ అండ్ హెడ్జెస్..భారత్ లాగే కప్ గెలుచుకున్న అనంతరం.. ఆస్ట్రేలియా ప్రపంచ కప్ నిర్వహణకు పూనుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 1987 కప్ నకు మాత్రమే స్పాన్సర్ గా ఉండిపోయింది. 1992 లో ఆస్ట్రేలియా లో జరిగిన కప్ నకు బెన్సన్ అండ్ హెడ్జెస్ అనే బ్రిటీష్ సంస్థ స్పాన్సర్ షిప్ దక్కించుకుంది.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# రైతు కష్టం



ఒక ఊరిలో రామయ్య అనే రైతు ఉండేవాడు. అతను తనకున్న రెండు ఎకరాలలో వరి పంట పండించేవాడు. పంట కోతకు వచ్చే సమయంలో చాలా వర్షం పడింది. పంట నాశనం అయిపోయింది. పంట అమ్మితే డబ్బులు వచ్చేవి కానీ చేతికి వచ్చిన పంట పోవడం వలన ఆ రైతు చాలా బాధ పడ్డాడు. రైతు కష్టం దేనికి పనికి రాకుండా పోయింది. తినడానికి బియ్యం లేక చాలా బాధపడ్డాడు. తనది గుడిసె ఆ గుడిసె కూడా వర్షానికి కూలిపోయింది. రైతు బాగున్నప్పుడు తను ఎంతో మందికి సహాయం చేశాడు కానీ తనకు కష్టం వచ్చినపుడు మాత్రం ఏ ఒక్కరు సహాయం చేయ డానికి ముందుకు రాలేదు. ఉండడానికి నీడ లేక ఆ రైతు కుటుంబం రోడ్డున పడింది. కొన్ని రోజుల తర్వాత వర్షం తగ్గిపోయింది. రైతు నిరాశపడకుండా తన గుడిసెను నిర్మించుకు న్నాడు. 'రైతు బందు' పథకంతో వచ్చిన డబ్బులతో మళ్లీ పొలం దున్ని నారువేశాడు. రైతు తనకు కష్టం వచ్చిందని దిగులుపడలేదు.

ఆశతో మళ్లీ పంటవేశాడు. రైతు కష్టం ఫలించింది. కొన్ని రోజుల తర్వాత మంచి పంట వచ్చి ంది. తను తినడానికి కొన్ని వడ్లు ఉంచుకొని మిగతావి అమ్మాడు. రైతు సంతోషపడ్డాడు. మన నోట్లోకి ఐదు వేళ్ళు తినడానికి వెళ్తున్నా యంటే దానికి కారణం రైతు. అందుకే రైతన్నకి ఏ కష్టం వచ్చినా ఆదుకోవాలి.

**గంగారపు శృతి,8వ తరగతి,**
**నర్సింహుల పల్లి, పెద్దపల్లి జిల్లా.**

# చిట్టెలుక తెలివి



రాజపురం అనే గ్రామంలో రామయ్య అనే రైతు ఉన్నాడు. అతనికి నాలుగు ఎకరంల పొలము ఉంది. అందులో వరి పంట వేశాడు రైతు, బాగా పంట పండింది, రైతుకి మంచి లాభం వచ్చింది. తరువాత ఏడాది పంట బాగా పండింది, అయినా రైతుకు దిగుబడి లేదు, దానికి కారణం, ఎలుకలు, పక్షులు, పంటని తినడం గ్రహించాడు ఆ రైతు. అప్పుడు ఒక వలని పైరు పైన వేశాడు రామయ్య. ఎప్పటిలాగే ఎలుకలు, ముంగిసలు, పక్షులు, ఆ పంట దగ్గరకు వచ్చాయి. ఎలుకలు ఎక్కువగా ఉండడం చూసి ఒక పిల్లి ఆ స్థలంకి వచ్చింది.. ఆ పిల్లి రైతు వేసిన వలలో చిక్కుకుంది.ఒక చిట్టెలుక చిన్న రంధ్రం నుండి వచ్చి ధాన్యం తినటానికి పంట దగ్గరికి వెళ్ళింది. అక్కడ పిల్లిని చూసి భయపడి దాని రంధ్రంలోకి వెళ్లి దాక్కోవాలనుకుంది, కానీ ఆ కన్నం దగ్గర ముంగిస ఉంది. పోనీ ఇంకో ప్రక్కకు వెళ్దామంటే చెట్టు పైన కాకి ఒకటి ఉంది, ఎటు వెళ్లినా ప్రమాదమే అని ఆ చిట్టెలుక తెలివిగా ఆలోచించింది. పిల్లి వైపు చూసింది చిట్టెలుక, ఈ పిల్లి నాకు శత్రువే కానీ వలలో చిక్కుకుంది నన్నేమీ చేయలేదు, పిల్లి అంటే కాకికి, ముంగిస కి భయమే. అందుకు నేను పిల్లి తో స్నేహం చేస్తా అని పిల్లి దగ్గరకు వెళ్ళింది.

అయ్యో! పిల్లి బావ! వలలో చిక్కు ఉన్నావా?

అవును చిట్టి మరదలా! నువ్వు ఈ వలను కొరికి రైతు వచ్చే లోపల నన్ను రక్షించు అన్నది పిల్లి. హా! అలాగే బావ! అని క్షేమ సమాచారమంతా అడుగుతుంది, నెమ్మదిగా వలను కొరుకుతుంది. వేగంగా వలను కొరికితే ఈ పిల్లి నన్ను తినేస్తుంది అని ఆలోచించింది ఎలుక. వలను మెల్లమెల్లగా కొరుకుతూ రైతు రావడం చూసి, అతను వచ్చేసరికి వల నుండి పిల్లిని విడిపించింది. రైతు వచ్చి కర్రతో పిల్లిని కొట్టాలనేసరికి,, పిల్లి, ఎలుక, ముంగిస, కాకి, అన్ని పరుగున పారిపోయాయి. హమ్మయ్య! అనుకుంది చిట్టెలుక...చిట్టెలుక.! నువ్వు చిన్న జీవివే అయినా సమయస్ఫూర్తితో నన్ను కాపాడావు. శక్తితో నిమిత్తం లేకుండా నీమీద నువ్వు నమ్మకంతో అపాయంలో మంచి ఉపాయం ఆలోచించావు. ఎవరికైనా ఆపద సమయములో కావాల్సింది అదే...."అన్నది పిల్లి. ఇంకా మిగతా పక్షులు, ఎలుకలు, ముంగిసలు, అభినందనలతో ముంచెత్తాయి చిట్టెలుక ను.

**బల్ల కృష్ణవేణి, పలాస, శ్రీకాకుళం జిల్లా**

# జెడిఎస్ చేరికతో బిఆర్‌ఎస్‌కు షాక్

## కెసిఆర్‌కు మింగుడుపడని జెడిఎస్

హైదరాబాద్,సెప్టెంబర్23 : దక్షిణాదిన తమకు అధికారం దక్కిన ఏకైక రాష్ట్రం కర్నాటకలో ఇటీవల పరాభవం ఎదుర్కొన్న బీజేపీ ఎలాగైనా మళ్లీ బలపడాలని చూస్తోంది. ప్రత్యర్థుల బలహీనతలను అడ్డం పెట్టుకుని వారిని దారిలోకి తెచ్చుకుంటోంది. ఇందులోభాగంగా ఎన్నికల ముందు వేసిన ఎత్తుగడ పారింది. అటు ఆ ప్రాంతీయ పార్టీకి కూడా మనుగడ సమస్య ఎదురవడం బీజేపీకి కలిసి వచ్చింది. గత మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. పొరుగున ఉన్న తెలంగాణలో అధికారంలోకి వచ్చేస్తామని గొప్పలు పోతున్న ఆ పార్టీకి కర్ణాటక వాస్తవం ఏమిటో చాటింది. దీంతో బీజేపీకి ఏం చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే పరువు దక్కించుకునే ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆ క్రమంలో జేడీఎస్ పార్టీని ఎన్‌డిఎ కూటమిలో చేర్చుకోవడంతో అక్కడ మళ్లీ ప్రయోగాలకు సిద్దం అవుతోంది. జేడీఎస్ పార్టీ కర్ణాటకలో మూడో పెద్ద పార్టీ. కుమారస్వామి బీజేపీ మద్దతుతో 2006లో అధికారం పంపిణీ పద్ధతిన సీఎం పదవి చేపట్టారు. కానీ, బీజేపీ వంతు వచ్చేసరికి పదవి దిగేందుకు ఒప్పుకోలేదు. ఈ అవమానాన్ని ఆయుధంగా మలుచుకున్న బీజేపీ 2008లో పూర్తి మెజార్టీతో అధికారంలో వచ్చింది. ఆ తర్వాత రెండు పార్టీలు కలవకున్నా మళ్లీ ఇప్పుడు జట్టు కట్టాయి. తాజాగా కుమారస్వామి బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమిలో చేరారు. వాస్తవానికి ఇటీవల ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడమే కాదు.. జేడీఎస్ ఎన్నడూ లేనంతగా 19 స్థానాలకే పరిమితమైంది. రెండు నెలలుగా బీజేపీ-జేడీఎస్ మధ్య పొత్తు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అవిప్పుడు కొలిక్కి వచ్చాయి. జెడిఎస్ ఎన్‌డిఎ కూటమిలో చేరడంతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కు షాకింగ్ న్యూస్ .కెసిఆర్ మొదట కర్ణాటకపైనే ఫోకస్ పెట్టారు. దేవెగౌడ, కుమార స్వామిలను కలిశారు. రెండు పార్టీలు కలిసి నడిచేందుకు సిద్ధమైనట్లుగానూ కనిపించింది. కానీ, ఇప్పుడు ఎన్డీఏలోకి వెళ్లిన జేడీఎస్ బీఆర్ఎస్ అధినేతకు షాక్ ఇచ్చింది. దీనిపై తెలంగాణ సీఎం కెసిఆర్ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

## జగిత్యాల పురపాలక సంఘం 'స్వచ్ఛత హి సేవ' ప్రతిజ్ఞ



**జగిత్యాల సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఓల్డ్ హై స్కూల్ లో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు మాట్లాడుతూ పిల్లలకు పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం నిర్మూలన, దోమల నివారణ, మొక్కల పెంపకం, ఫ్రైడే డ్రై డే, వ్యక్తిగత పరిశుభ్రత, క్లీన్ జగిత్యాల – గ్రీన్ జగిత్యాల మూవ్ మెంట్ తదితర విషయాల ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, చందు, కార్మికులు పాల్గొన్నారు.

### తానా కవయిత్రుల అంతర్జాల సమ్మేళనానికి

## ప్రత్యేక అతిథి గా 'పింగళి భాగ్యలక్ష్మి'




**గుంటూరు సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** తానా అంతర్జాతీయ కవయిత్రుల అంతర్జాల సమ్మేళనానికి" ప్రత్యేక అతిథి"గా గుంటూరుకు చెందిన ప్రముఖ కవయిత్రి, జర్నలిస్ట్ పింగళి భాగ్యలక్ష్మి ని సెప్టెంబర్ 24 జరిగే, ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నారీ సాహిత్య భేరీ", అంతర్జాతీయ శతాధిక కవయిత్రుల సమ్మేళనం కార్యక్రమానికి ఆహ్వానించారు. తానా వారు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో కవిత్వం వినిపించటానికి తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించినందుకు తానా అధ్యక్షులు నిరంజన్ శృంగ వరపుకు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూరకు, , సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ కు భాగ్యలక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు. 14 గంటల పాటు నిర్విరామంగా జరిగే సాహిత్య సమ్మేళనం ఇది. భారత్‌తో పాటు విశ్వ వ్యాప్తంగా సుమారు 15 దేశాలకు చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రులు, రచయిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. వీరితో పాటు ప్రముఖ మహిళలు పాల్గొంటారు. అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాలంలో జరిగే ఈ కార్యక్రమం 10 కి పైగా మాధ్యమాలలో ప్రత్యేక్ష ప్రసారం చేస్తారు. యాప్ టీవీ ద్వారా యూరోపియన్ దేశాలు,అమెరికా వంటి దేశాల్లో, ఈ టీవీ భారత్, మన టీవీ, తెలుగు వన్, తానా అధికారిక యుట్యూబ్ ఫేస్బుక్ చానెల్ వంటి చానెల్ లలో ప్రత్యక్ష ప్రసారం వస్తుంది. ఇటువంటి ప్రత్యేక కార్యక్రమంలో తనను ఎంపిక చేసినందుకు భాగ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. గృహిణిగా వుంటూ భాగ్యలక్ష్మి అనేక వచన కవితలు, వ్యాసాలు, ఐదు కథలు రచించారు. రచయిత్రిగా, కుకరి ఎక్స్పర్ట్ గా, టివి గేమ్ షోస్ పార్టిసిపెంట్‌గా, రేడియో ప్రోగ్రామ్స్ ప్రసంగకర్తగా, వ్యాసకర్తగా, పుస్తక సమీక్షకురాలిగా, సన్మాన పత్రాల రచయితగా, ముగ్గులపోటి ఎక్స్పర్ట్ గా, సండేబుక్స్ మరియు మాసపత్రికలకి ముఖచిత్ర కథనం రచయితగా ప్రఖ్యాతి పొందారు. సాహితీ సేవలో భాగంగా ప్రధాన భూమిక పోషిస్తూ అనేకమంది కవులను ప్రోత్సహిస్తున్నారు. భాగ్యలక్ష్మికి తానా ద్వారా అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని పలువురు పెద్దలు, కవి పండితులు గిరిభూషణరావు, వైష్ణవి హర్షం వ్యక్తం చేశారు.

## వీనస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**చిగురుమామిడి సెప్టంబర్ 23 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో గణేష్ నవరాత్రి వేడుకలలో భాగంగా వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన విగ్రహ దాత గట్టు శిరీష గట్టు కిరణ్ (కుమారుడు క్రిశాంక్) మరియు యూత్ సభ్యులు.. అనంతరం భక్తులందరికీ వీనస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఏకదంతుని దయతో ప్రజలందరూ, ఆయురా రోగ్యాలతో ఉండాలని, పాడిపంటలతో విలసిల్లాలని కోరారు. లడ్డు వేలం పాట లో కాకుండా లక్కీ డ్రా కూపన్లు పెట్టామని ఈ లక్కీ డ్రా నీ ఒక కూపన్ పది రూపాయలు అని ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు యూత్ సభ్యులు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల ప్రతిజ్ఞ




**మెట్‌పల్లి సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని శాతవాహన యూనివర్సిటీ – జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) ప్రోగ్రాం కో– ఆర్డినేటర్ డాక్టర్ శ్రీవాణి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం రోజున పరిశుభ్రత కార్యక్రమంపై స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ నేతృత్వంలో స్థానిక కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి మరియు అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కే. వేంకయ్య ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందిచే ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతీ వారానికి రెండు గంటల పాటు పరిశుభ్రత కోసం సమయాన్ని కేటాయించాలని వాలంటీర్లకు సూచించారు. పరిసరాల్లో పేరుకుపోతున్న చెత్త, చెదారాన్ని తొలగించాలని, అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని పేర్కొంటూ, ప్రజల సంక్షేమం కోసం పరిశుభ్రతను పాటించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ప్రతిజ్ఞ చేయించిన అనంతరం స్థానిక కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కే. వేంకయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పరిశుభ్రతను పాటిస్తేనే, వారు సుఖంగా ఉంటారన్నారు. కీర్తిశేషులు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ ప్రభుత్వ కళాశాలల్లో అమలు పరుస్తుందని అన్నారు.రోడ్లు, మురికి కాల్వలు,పార్కులు, దేవాలయాలు,బస్ స్టాండ్లు, మార్కెట్లు తదితర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని,అందుకోసం వలంటీర్లు అన్ని సమయాల్లో సుముఖంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.పరిశుభ్రతను పాటించడానికి స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని, విధిగా అమలు చేయాలని స్థానిక ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కే.వేంకయ్య,అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్,డిగ్రీ కళాశాలల వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఒక్కొక్క వాలంటీర్, వంద మందికి పరిశుభ్రతలో భాగస్వామ్యం చేయించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల సహాయ ఆచార్యులు బిల్ల రాజేందర్, లెక్చరర్లు మనోజ్ కుమార్, గట్టయ్య,గణేష్, అంజయ్య, బోధనేతర సిబ్బంది లక్ష్మినారాయణ, అన్వేష్, బాబు, మునీర్, లింగం, భూలక్ష్మీ లతో పాటు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష




**జగిత్యాల సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ప్రజాస్వామ్యంలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు నైతిక బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో వివిధ విద్యాసంస్థల విద్యార్థులకు ప్రదర్శనలు, పద్య, పాట, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యకలాపాలలో భాగంగా భవిష్యత్ ఓటర్లు, యంగ్ ఓటర్లకు నాటక ప్రదర్శక పోటీలను నిర్వహించి ఎంపిక అయిన వారిని రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు ప్రదర్శించడానికి ముగ్గురు చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు, స్కిట్ లో 16, పాటల్లో 16, పద్యంలో 16 టీం లు పాల్గొని ప్రదర్శించారు. ప్రతీ ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కల్పించడంతో పాటు వినియోగించుకునే విధంగా పలు విధాలుగా అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జనవరి 1, ఏప్రిల్ 1, ఆగస్టు 1, అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు వచ్చే యువత వారి పేర్లను ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం–6 లో వివరాలు సమర్పించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరు నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల నేపథ్యంలో భారత ప్రభుత్వం ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవు దినంగా ప్రకటిస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వృద్ధులు వాళ్ళు కూడా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారని, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం కొంత మేర తక్కువగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లోని ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా యువత వివరించాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై కూడా విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు వారి ఓటు ఎవరికీ వెళ్ళింది అనే విషయాన్ని తెలుసుకునేందుకు ఎన్నికల కమీషన్ వీ.వీ.ప్యాట్ లను ఏర్పాటు చేసి పరిశీలించుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్ తరాల వారు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. 18 ఏళ్లు నిండ బోతున్న వారు కూడా ఓటు హక్కు కల్పించుకునేందుకు జాబితాలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ ఈ.డి, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి సాయి బాబా, ప్రిన్సిపాల్ అశోక్, వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థల అధికారులు, సిబ్బంది, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘ గణేశుని వద్ద హెూమం, అన్నదానము



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలో గంగపుత్ర సంఘం గణపతి మండపం వద్ద హెూమము అన్నదాన కార్యక్రమము సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పర్రె రమేష్, సంఘ సభ్యులు రామగిరి రాజన్న, దగ్గర శ్యామ్, మంగిలి పెల్లి అమ్మయ్య, రాజయ్య రమేష్ మధు, సుమంత్ సంఘ సభ్యులు, యూత్ సభ్యులు అర్చకుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణనాథుడిని దర్శించుకున్న మంత్రి కొప్పుల



**గొల్లపల్లి సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** రాష్ట్ర ఎస్సి అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకున్నారు. వినాయకుడికి మంత్రి పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటూ గణనాధుడికి వేడుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి కొప్పుల ఈశ్వర్ కు స్వాగతం పలికారు. మంత్రి వెంట బీఆర్ఎస్ సీనియర్ నేత ఓరుగంటి రమణరావు తదితరులు ఉన్నారు.

## గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

### శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో సి.సి. కెమెరాల ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. జగిత్యాల పట్టణంలో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలు అయన టవర్ సర్కిల్, లడ్డా కాజా, తీన్ ఖని, నిమర్జనం జరిగే చింత కుంట చెరువు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్ళ ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచ మని, శోభాయాత్ర వెళ్ళేమార్గంలో ఇతర శాఖల యొక్క సమన్వయముతో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అంది ంచాలని కోరారు. జిల్లా ఎస్పీ వెంట డిఎస్పి వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, డి ఈ రాజేశ్వర్, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, ఆరిఫ్ అలీ ఖాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్ర ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ కి వరుస షాకులు ఇస్తున్న నాయకులు



**జమ్మికుంట సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** బీజేపీ ఎంఎల్ఏ ఈటల రాజేందర్ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతం చేసే పనిలో ఉంటే ఒకవైపు సొంత నియోజకవర్గంలో సొంత క్యాడర్ ను పట్టించుకోకపోవటం, బీజేపీ కార్యకర్తలు రోజు రోజు కు అధికార పార్టీ లో జాయిన్ కావటం జరుగుతుంది. శనివారం నగురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కవ్వంపల్లి సంపత్ బీజేపీ పార్టీ నుండి బీ ఆర్ ఎస్ పార్టీ లోకి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు.

## ప్రయాణికుల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలి

### ఆర్టీసీ ఏండీ సజ్జనార్



ఉదయం 06.00 గంటలకు మరియు మధ్యాహ్నం 2.00 గంటలకు రెండు సెషన్ ల లో టి.ఎస్.ఆర్టీసీ ఎం.డి సజ్జనార్ ఆర్టీసీ ఉద్యోగులందరితో జూమ్ సమావేశం ద్వారా సమావేశమై వారందరికీ ముందుగా ప్రభుత్వం లో విలీనం అయిందుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కండక్టర్, డ్రైవర్, మెకానిక్,అధికారులకు ప్రమాదాల నివారణ, సెల్ ఫోన్ డ్రైవింగ్ నివారణ, ప్రయాణికుల పట్ల మర్యాద ప్రవర్తించడం అనే అంశాలపై తగిన సలహాలు,సూచనలు చేశారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ టి.ఎస్. ఆర్టీసీ బ్రాండ్ ఇమేజ్ ను కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నది అని సూచించడం జరిగింది. ఇట్టి జూమ్ సమావేశంను కోరుట్ల డిపో ఉద్యోగులు డిపో మేనేజర్ ఆఫీస్ లో పెట్టడం జరిగింది. ఇందులో డిపో మేనేజర్ విజయ మాధురి మరియు ఉదయం మరియు సాయంత్రం 2 సెషన్స్ లో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనడం జరిగినది.

## గణేశ మంటపాలను సందర్శించిన డా. భోగ శ్రావణి ప్రవీణ్



**సారంగాపూర్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి ,లక్ష్మీదేవిపల్లి,రేచపల్లి,ధర్మనాయక్ తండా గ్రామాలలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణిప్రవీణ్. ఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల అరుణ్ కుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజం, యూత్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



**బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ కవిత నివాసంలో కవిత తో భేటీ. వెంట ఉన్న బిసి కమీషన్ ఛైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు**
(ప్రజామంటలు)

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ, పూజ అన్నదానం..

### భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

### ఆదర్శ యూత్ అధ్యక్షులు గరిగే గంగ నర్సయ్య



**కోరుట్ల రూరల్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరత్రోత్సవాలను పురస్కరించుకొని కుంకుమ పూజ కార్యక్రమంలో ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. తదుపరి అన్నదాన కార్యక్రమం లో ఇట్టి అన్నదాన కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగినది. కుంకుమ పూజలో అమ్మవారి ప్రవల్లిక మరియు పలు రకాల ఆహార పదార్థాలు తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు. ఈ సందర్భంగా, అధ్యక్షులు గరిగే గంగా నర్సయ్య మాట్లాడుతూ గణపతి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సుఖ సంతోషాలతో అందరూ బాగుండాలని కోరారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రజలు అంటున్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఆదర్శ యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

prajamantalau daily pages (24-09)_times of varha main (13-2).qxd 9/24/2023 4:59 AM Page 5



# కౌశిక్ రెడ్డిది ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు

### జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కసుబొజ్జుల వెంకన్న

**జమ్మికుంట సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ప్రభుత్వ పథకాలు విఫలం చెందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షుడు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షుడు కసుబోజుల వెంకన్న తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి, బీసీ, మైనార్టీ పథకాలు హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అమలు చేయడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇంతవరకు పేదలకు పంపిణీ చేయలేదని ధ్వజమెత్తారు. ఎన్నిక దృష్ట్యా ముఖ్యమంత్రి గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. అసంపూర్తి పథకాలతో మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బీసి బందు, మైనార్టీ బందు పథకమని తెరమీదికి తెచ్చి ప్రజలను అయోమయ పరిస్థితిలో పడేశరని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బందు, మైనార్టీ బందు ఇంతవరకు ఒక్కరికీ కుడా పంపిణీ చేయలేదని మండిపడ్డారు. విఫలం చెందిన పథకాలను సఫలైయ్యాని మాయమాటలు చెప్పుకుంటూ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పాడి కౌశిక్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు కానీ గోడలమీద రాతలకు, ఫ్లెక్సీలకు, హోర్డింగులకు, ప్రచార సంచులకు మాత్రమే పరిమితమవుతున్నారు. కానీ ప్రజల గుండెల్లో ఇముడలేక పోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలనే బీ.ఆర్.ఎస్ పార్టీ



కొనసాగిస్తుందని తెలిపారు. సోనియా గాంధీ ప్రజలకు అమలు చేయబోతున్న ఆరు డిక్లరేషన్ పథకాలను కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బల్మూరి వెంకట్ అధ్వర్యంలో త్వరలో గడప గడపకు తీసుకెళ్లే ప్రచార కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ సెల్ చైర్మన్ సలీం పాష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పందిళ్ళ శంకర్, చిలువేరు రాజమౌళి, పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గొట్టే ప్రభుదాస్, గుర్రపు మురళి, అకినపెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కుల బాంధావులకు అండగా నాగుర్ల వెంకటేశ్వర్లు

### పలు కుటుంబాలకు పరామర్శ



**జమ్మికుంట సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** వీణవంక మండల్ హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన లకోట వెంకన్న తండ్రి అయిన లకోట రాజీరు అనారోగ్యంతో మృతి చెందగా అలాగే ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఇంగిలే మోతయ్య ఇంగిలే ఉప్పలక్క అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని రైతు రుణ విమోచన కమిటీ చైర్మన్ ఆరే సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెండా రాజేష్ కరీంనగర్ జిల్లా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు, డివిజన్ ఇంచార్జ్ ప్రభాకర్, ఇల్లందకుంట ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్ కలిసి వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని నిలిపి నింపారు. హిమ్మత్ నగర్ నివాసులు బాపూరావు రాజేశ్వరరావు, రాజీరు, సంపత్, శ్రీరాములపల్లి నాయకులు సంతాజి లక్ష్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోడరాజు ఖబర్దార్

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

### బీఎస్పీ మండల అధ్యక్షుడు చిట్టెల సతీష్ కుమార్



**చిగురుమామిడి సెప్టెంబరు 23 (ప్రజామంటలు):** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బోడ రాజు వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని చిట్టెల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో ఉన్నప్పుడు నక్సలైట్లను జనజీవన స్రవంతిలో కలిపి వారికి ఉపాధి కల్పించిన మహోన్నతమైన వ్యక్తి, అదేవిధంగా రాష్ట్రంలో గురుకుల సెక్రటరీ ఉన్నప్పుడు కొన్ని వేల మంది విద్యార్థుల జ్ఞానాన్ని నింపి డాక్టర్లను పైలట్లను ఇంజనీర్లను వివిధ రకాల ఉద్యోగాలు స్థానం కల్పించి, అతి చిన్న వయసులో ఒక గిరిజన అమ్మాయిని ఎవరెస్టు శిఖరాలను సైతం ఎక్కించినటువంటి ఘనత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి దక్కుతుంది అన్నారు. ఇదే విధంగా జనాభా ప్రతిపాదికన రాజ్యాంగబద్ధంగా 52 శాతం ఉన్న బీసీలకు 60 నుంచి 70 సీట్లు కేటాయించి బీసీల రిజర్వేషన్ పెంపొందించాలని ఉద్యమ ఆకాంక్షతో ముందుకు వెళుతున్నటువంటి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్న అగ్రవర్ణ పార్టీల కోవర్ట్ అయినటువంటిబోడ రాజ్ వెంటనే తమ వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తగిన బుద్ధి చెప్తాం అని అన్నారు.

## బి.సిలకు కేటాయించిన పదవులను బిసిలకే ఇవ్వాలి : గుంటి గంగారాం డిమాండ్



**జగిత్యాల సెప్టెంబరు సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ప్రజల చేత ఎన్నుకోబడిన బి.సి. ప్రజా ప్రతి నిధులకు కేటాయించిన. పదవులను బీసీ లకు ఇవ్వకుండా, ఇతర అగ్ర వర్ణ నాయకులను పదవులలో కూర్చుండబెట్టి, బిసిలకు అన్యాయం చేయడం సరికాదని, బిసిలకు న్యాయం చేయాలని జిల్లా బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు తరుపున రాంచందర్, ఉపాధ్యకులు, బాలపల్లి మాజీ సర్పంచ్ గుంటి గంగారాం డిమాండ్ చేశారు. బి.సి. ప్రజానిధులకు జరుగుతున్న అన్యాన్ని అడ్డుకోవాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని బి.సి. మహిళకు కేటాయించిగా, దానికి విరుద్ధంగా ఓ సి ప్రజా ప్రతినిధని చైర్మన్ గా, అలాగే జగిత్యాల రూరల్ మండల అధ్యక పదవులను బి.సి. లకు కేటాయించగా ఆయా పదవులలో అగ్రవర్ణ నాయకులను ఆ పదవిలో కూర్చోబెట్టడం, దాన్ని బిసి నాయకులు మౌనంగా చూస్తూ ఉండడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనన్నారు. రాజ్యంగం ద్వారా సంక్రమించిన పదవులలో బి.సి.లు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## గాంధీ ఆసుపత్రిలో ఆధ్యాత్మిక సందడి

### టీ.ఎన్.జీ.వో. ఆధ్వర్యంలో గణేశుడి వేడుకలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ప్రతిరోజు వేలాది మంది పేషంట్లు, విజిటర్స్ తో కిటకిటలాడే గాంధీ ఆసుపత్రి శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకొంది. టీ.ఎన్.జీ.వో ఉద్యోగ సంఘం గాంధీ యూనిట్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో నెలకొల్పిన గణేశ్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వేలాది మందికి అన్నప్రసాదం వితరణ చేశారు. సూపరింటెండెంట్ ప్రొ.ఎం.రాజారావు మాట్లాడుతూ.... సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమంతో మానసిక ప్రశాంతత, ఇటు సేవా భావం పెరుగుతుందన్నారు. ప్రతి పండుగను ఎంతో శ్రద్దతో, భక్తి భావంతో నిర్వహిస్తున్న టీ.ఎన్.జీ.వో గాంధీ యూనిట్ ను ఈసందర్భంగా సూపరింటెండెంట్ అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ఆర్.ఎం.వో డా.జయకృష్ణ, టీ.ఎన్.జీ.వో హైదరాబాద్ జిల్లా సెక్రటరీ విక్రం, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజ్కుమార్, వైస్ ప్రెసిడెంట్ నరేశ్ కుమార్, శ్రీనివాస్, గాంధీ యూనిట్ అద్యక్ష, కార్యదర్శులు జి.ప్రభాకర్, అమృత ప్రసన్నానంద్, యాదిలాల్, ట్రెజరర్ శ్రావణ్ కుమార్, నాయకులు కలీం, సరళ, యూసుఫ్, సత్యనారాయణ, జనార్ధన్, మక్సూద్, ప్రవీణ్, భావన, శ్రీనివాస్, విశ్వనాథ్, గోపాల్, నాగబ్రహ్మం పాల్గొన్నారు.

## హరీశ్వర్ రెడ్డి మృతికి మంత్రి సబిత నివాళులు



**హైదరాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ మాజీ డిప్యూటీ స్పీకర్, పరిగి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి భౌతిక కాయానికి విద్యా శాఖా మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి నివాళులు అర్పించారు. హరీశ్వర్ రెడ్డి మరణవార్త తెలిసిన వెంటనే మంత్రి శనివారం ఉదయమే నగరం నుండి పరిగి బయలుదేరి వెళ్లారు. పరిగిలో వారి నివాసంలో సతీమణితో గిరిజారెడ్డి తో పాటు కుమారులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, అనిల్ రెడ్డి లను పరామర్శించారు. హరీశ్వర్ రెడ్డి మృతి పట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన హరీశ్వర్ రెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో సీనియర్ నేతగా జిల్లా అభివృద్ధికి కృషి చేశారని, తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసారన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి వెంట వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, నాయకులు ఉన్నారు.

## స్వచ్ఛత కార్యక్రమం ప్రారంభించిన మాలోత్ లక్ష్మి బీల్ నాయక్

### జడ్పీటీసీ భూక్య మంగ శ్రీనివాస్




**అక్కన్నపెట్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** అక్కన్నపెట్ మండలం రామవరం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమంను అక్కన్నపేట ఎంపీపీ మాలోత్ లక్ష్మి బీల్ నాయక్, జడ్పీటీసీ భూక్య మంగ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తడి చెత్త, పొడి చెత్త ను గ్రామపంచాయితీ చేత్తబండి కి ఇచ్చి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, ఎంపీవో కవి కుమార్,పంచాయతీ కార్యదర్శి అనూష,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులుఎడబోయిన మధుసూదన్ రెడ్డి,వార్డు సభ్యులు దొకి మంజుల, విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాల్లో 'నో బ్యాగ్స్ డే' సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో గల అల్టిట్యూడ్ పాఠశాలలో గణపతి ఉత్సవాలలో భాగంగా నో బ్యాగ్స్ డే సంధర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలు కరస్పాండెంట్ కార్తిక్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గణపతి చరిత్ర, రామాయణం వంటి నాటకాలు ప్రదర్శించారు. పౌరాణిక వేషధారణలో విద్యార్థులు చూపరులని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిఈటి తిరుపతి, ఉషారాణి, రాజేశ్వరి, లావణ్య, క్రిష్ణాకర్, కార్తిల్, అనూష, తదితరులు పాల్గొన్నారు.






## సర్పంచ్ శ్రీపతి బాపు కు ఆత్మీయ సన్మానం




**(ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం సర్పంచ్ శ్రీపతి బాపును శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహుకరించారు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా మహాదేవపూర్ ను తీర్చిదిద్దిన తీరును ప్రశంసించారు సర్పంచ్ కృషి ఫలితమే గ్రామంలో మార్పు వచ్చిందని అన్నారు సాధించాలనే పట్టుదలనే గ్రామాన్ని ప్రగతి పథంలో ముందంజలో నిలబెట్టాలని అన్నారు ఇదే ఉత్సాహంతో పనిచేసి గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకుల అశోక్, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, సక్క రామ్ రాజునాయక్ ప్రవీణ్ రెడ్డి అనిల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గణనాధులను దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ లోని వడ్డెర బస్తీలో బంటి బాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనంత కృష్ణారావు, నవీన్ ఏర్పాటు చేసిన గణానాధుడి మండపాలను శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు దర్శించుకొని పూజలు చేశారు. గణేశ్ మండప నిర్వాహకులు వీరిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీఫ్ రాజ్, నాయకులు కిషోర్, గంట రాజు సాగర్, కిషోర్ యాదవ్, భూపతి హరి, కృష్ణ, సాయి, పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ యూనివర్శిటీస్ టీచర్స్ 3వ సమావేశం




**హైదారాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** తెలంగాణ స్టేట్ యూనివర్శిటీ టీచర్స్ 3వ కన్వెన్షన్ "తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య యొక్క సమకాలీన మరియు నేపథ్య సమస్యలు - సాధ్యమైన చర్యలు" అనే అంశంపై తెలంగాణ స్టేట్ యూనివర్శిటీస్ టీచర్స్ 3వ సమావేశం నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు బి. వినోద్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి, విద్యుత్ రంగం, నీటిపారుదల ప్రాజెక్టులు, సామాజిక మౌలిక సదుపాయాల కల్పన, మిషన్ కాకతీయ, వంటి వివిధ రంగాల్లో సాధించిన విజయగాథల గురించి సభ్యులకు వివరించారు. వైద్య కళాశాలల స్థాపన, సంక్షేమ పాఠశాలలు మరియు కళాశాలలను బలోపేతం చేయడం. అయితే, ఉన్నత విద్య, ఆరోగ్య రంగంలో చాలా చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ కేంద్రీకృత చర్యలతో ఉన్నత విద్యా రంగాన్ని పునరుద్ధరించడం తక్షణావసరమని ఆయన నొక్కి చెప్పారు. యూనివర్శిటీ నిర్మాణాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని ఆయన గట్టిగా సూచించారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో (శిశు సంక్షేమం మొదలైనవి) విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్‌లను అందించడం ద్వారా విద్యార్థులకు వాస్తవిక అనుభవాన్ని పొందేందుకు వివిధ చర్యలను ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయాలకు సంబంధించి టిఎస్‌యూటిఏ వివరించిన వివిధ సమస్యలను పరిష్కరించడంలో, అతను విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయుల వయస్సు పెంపుదలను గట్టిగా సమర్థించాడు. తార్కిక ముగింపు కోసం అన్ని సమస్యలను తెలంగాణ ప్రభుత్వ అధికారులకు అందజేస్తామని టీఎస్‌యూటీఏకు హామీ ఇచ్చారు. భావజాలంతో సంబంధం లేకుండా విద్యార్థులను రాజకీయ భాగస్వామ్యానికి దూరంగా ఉంచడం కుట్ర అని, దీని పర్యవసానాలు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆయన తెలియజేశారు. సూపర్ యాన్యుయేషన్, రిక్రూట్‌మెంట్, ఓప్షిఎస్/ఓయ్యూ, సిపిఎస్, యూజిసి బకాయిలు, హెల్త్ కార్డులు, యూనివర్సిటీ బడ్జెట్ పెంపుదల, ఇంజినీరింగ్ ఫ్యాకల్టీలకు ఏఐసింటిఈ నిబంధనల అమలు, %జాూూ% ప్రమోషన్‌ల కోసం యూహెచ్‌సి తాజా నిబంధనలను వన్-టైమ్ ఆప్షన్‌తో అమలు చేయడం గురించి కూడా చర్చించి హామీ ఇచ్చారు. అన్ని విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయ-సంబంధిత నిబంధనల అమలులో ఏకరూపత (జి.ఓ. నం. 15), ఉపాధ్యాయ-కేంద్రీకృత చొరవతో వివిధ రకాల గత సేవలను పరిగణనలోకి తీసుకోవడం మొదలైనవి). ఈ సందర్భంగా టీఎస్‌యూటీఏ లోగోను ఆవిష్కరించారు. టిఎస్‌పిఎస్‌సి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి కూడా తెలంగాణ ప్రభుత్వానికి చిన్నపాటి పెండింగ్‌లో ఉన్న యూనివర్సిటీ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమానికి టీఎస్‌యూటీఏ అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. మల్లేశం అధ్యక్షత వహించగా, ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి (కేయూ), ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస్, టిఎస్‌యూటిఏ ప్రధాన కార్యదర్శి మరియు ప్రొఫెసర్ గుంటి రవీందర్ (డా.బిఆర్ ఏఓయ్యూ), టిఎస్‌యూటిఏ టిఎస్‌యూటిఏ ఉపాధ్యక్షుడు మరియు డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు (వర్కింగ్), టిఎస్‌యూటిఏ. టీఎస్‌యూటీఏ అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. మల్లేశం అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రాతినిధ్యాల నుంచి ఫలితాల వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని సూచించారు. ఉపాధ్యాయులు మరియు సహాయక సిబ్బంది ప్రయోజనాల దృష్ట్యా అన్ని యూనివర్శిటీ అసోషియేషన్‌ల మధ్య ఐక్యత పెంచాలని ఆయన కోరారు. అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో ఒకే విధమైన నియమాలను అమలు చేయడానికి ఇది చాలా సమయం. చాలా రాష్ట్ర విశ్వవిద్యాలయాలు కేవలం ముప్పై శాతం ఫ్యాకల్టీతో పనిచేస్తున్నాయని ఆయన తెలియజేశారు. ఓయూష ఫ్యాకల్టీ మరియు సహాయక సిబ్బందికి సిపిఎస్ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం చాలా ఉంది. హెల్త్ కార్డు అమలు, యూజీసీ బకాయిల విడుదల.

ప్రొఫెసర్ సిహెచ్ టీఎస్‌యూటీఏ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ 3వ సదస్సు థీమ్, కీనోట్‌ను అందించారు. అతను విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి క్షీణించడం, విశ్వవిద్యాలయాలలో సరైన మరియు ఏకరీతి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు లేకపోవడాన్ని అంచనా వేసాడు మరియు మూడు రెట్లు చర్యలను ప్రతిపాదించాడు (సూపర్‌యాన్యుయేషన్ పెంపుదల - రిక్రూట్‌మెంట్ - కాంట్రాక్టు/పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల సేవా భద్రత). న్యాయమైన సమాజం కోసం సామాజిక శాస్త్రాలను బలోపేతం చేయాలని పునరుద్ఘాటించారు మరియు టిఎస్‌సిహెచ్‌ఈ ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశోధనా మండలిని ప్రతిపాదించారు. ఈ సదస్సులో, తెలంగాణలోని 15 రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు చెందిన వివిధ యూనివర్సిటీ 55 అధ్యాపకులు మరియు టిఎస్‌యూటిఏ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రొ. మంగు (ఓయూయ), డాక్టర్. పి. రజనీకాంత్ (పిజేఏయూద), ప్రొఫెసర్. పున్నైహ్ (టియూ), ప్రొఫెసర్. సైదా నాయక్ ( జేఎన్‌టియూహెచ్ ), డాక్టర్ సబీనా హెరాల్డ్ (ఎంజియూ), ప్రొఫెసర్ సరస్వతమ్మ (టిఎంవి), డాక్టర్ శ్రీపతి రావు (పియూ), డాక్టర్ హరికాంత్ (ఎస్‌యూ ), ప్రొ. మురళీ కృష్ణ (ఎస్‌పిఎస్‌టియూ), డాక్టర్ రంజిత్ కుమార్ (ఆర్‌జికేయూటి), ప్రొఫెసర్ వీర శ్రీకాంత్ (పిజేటిఎస్‌ఏయూడ), డాక్టర్ ఎన్. నర్సింలు, టిఎస్ యూటిఏ కోశాధికారి, విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పునరుద్ఘాటించారు. ఇంకా, ప్రొఫెసర్. సూర్య ధనంజయ (ఓయూ), ప్రొఫెసర్. శైలజ, ప్రొఫెసర్. జే.వి. రావు, ప్రొఫెసర్. సైదా అజీమ్ ఉన్నిన, ప్రొఫెసర్. అనంత లక్ష్మి, డాక్టర్. రమణ రావు, ప్రొఫెసర్. పి. శ్రీనివాస్, (ఓయూయ), డాక్టర్. ప్రశాంతి, డా. మద్దిలేటి పసుపుల (ఎంజియూ), డాక్టర్ ఉమ, ప్రొఫెసర్ బన్న ఐలయ్య, డాక్టర్ ఎ.వి. రావు (కేయూ). డాక్టర్ రవీంద్ర సోలమన్, డాక్టర్ దయాకర్, ప్రొఫెసర్ వెంకట్ రమణ, డాక్టర్ కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (24-09)_times of varha main (13-2).qxd 9/24/2023 4:59 AM Page 6



# సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ హుస్నాబాద్ పర్యటన






**హుస్నాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా సివి రామన్ స్కూల్ పిల్లలను పొడి చెత్త సేకరణ కేంద్రం సేంద్రియ ఎరువు తయారి కేంద్రాలను చూడడానికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ మరియు పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న హాజరు కావడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలందరూ తమ తల్లిదండ్రులకు ఇంట్లో ఉన్న చెత్తను తడి,పొడి చెత్తలుగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, పొడి చెత్త ని సేకరించిన అనంతరం జరిగే రిసైక్లింగ్ ప్రక్రియను, తడి చెత్త తో ఎరువు తయారు చేసుకొనే పద్ధతిని వివరిస్తూ శానిటేషన్ కార్మికులు చేసే సేవను పిల్లలకి వివరించడం జరిగింది. అనంతరం శానిటేషన్ జవాన్ సారయ్యని పిల్లలతో కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ ఐలేని అనిత రెడ్డి, కమీషనర్ ఎంఆర్ రాజశేఖర్, కౌన్సిలర్ కొంకటి నళిని దేవి, కో ఆప్షన్ మెంబర్ శంకర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే. సురేందర్ రెడ్డి





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది నిర్వహిస్తున్న 13వ రోజు సమ్మెకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అంగన్వాడి కార్యకర్తలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుంది అని వారికి కనీస వేతనం కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని అంగన్వాడి కార్యకర్తలను పర్మినెంట్ చేసి వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే బెనిఫిట్స్ ప్రతి ఒక్కటి అందజేయాలని కనీస వేతనం 26,000 చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు ఇవ్వాలన్న డిమాండ్ వారి యొక్క న్యాయ పరమైన డిమాండ్ లను అమలు చేయాలని, వారికి భారతీయ జనతా పార్టీ అండగా వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, నాయకులు శ్రీవర్ధన్, పల్లేపాటి మధుకర్, బిట్ల లింగయ్య, వెంకటేష్, ప్రశాంత్, రవి, రాజు, వినయ్, తిరుపతి, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్



**వరంగల్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమీషనర్ సూచించారు. ఎవరైన వ్యక్తులుగాని, సంస్థలు గాని ఎవరిపైనగాని తప్పుడు ఆరోపణలకు చేసిన అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదుక చేసుకోని తప్పుడు పోస్టులు చేస్తే వారిపై తీసుకునే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి. ఇందులో భాగంగా ఆరోపణలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసేందుకు గాను వినియోగించిన కంప్యూటర్లు, ల్యాప్ టాప్లు, హార్డ్ డిస్కు, సెల్ఫోన్లు ట్యాబ్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సాక్ష్యాల సేకరణ, దర్యాప్తులో భాగంగా వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# వొడితల రాజేశ్వర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**హుజురాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలం జూపక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఇల్లందుల రాజమ్మ కుటుంబ ఆర్థిక స్థితిగతుల గురించి జూపక గ్రామ మాజీ సర్పంచ్ ఇల్లందుల శ్రీనివాస్ వారి పరిస్థితిని వొడితల ప్రణవ్ కి వివరించడం జరిగింది. తక్షణమే స్పందించిన వొడితల ప్రణవ్ వారి కుటుంబానికి వొడితల రాజేశ్వర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయలు (10,000) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కేతిరి రాజిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి, తాళ్లపల్లి రాజమౌళి, పంజాల క్రాంతి, బండి మహేష్, టేకుల శ్రవణ్, రాకేష్ కుమార్, మధుకర్ రెడ్డి, విష్ణు, బాలక్రిష్ణ, మూడెప్పు సాయి, రూపి రెడ్డి యశ్వంత్ రెడ్డి, సల్పల రాకేష్, చేపూరి సుమంత్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగినది.



కేంద్ర క్యాబినెట్ మహిళ బిల్లు ఆమోదం తెలపడంలో కీలక పాత్ర పోషించిన భారత జాగృతి అధ్యక్షురాలు, గౌరవ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క ని హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ (ప్రజామంటలు)

# చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గం

## నిరనగా ఒకరోజు దీక్ష చేస్తా

## అధికారం శాశ్వతం కాదని జగన్ గుర్తించాలి

## మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆగ్రహం



**హైదరాబాద్,సెప్టెంబర్23 :** రాజ్యం ఎల్లకాలం ఉండదని,అధికారం శాశ్వతం కాదని నియంత జగన్ గుర్తుంచుకోవాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు హెచ్చరించారు. గవర్నర్ అనుమతి లేకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని మండిపడ్డారు.. చంద్రబాబు అక్రమ అరెస్టును మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు తీవ్రంగా ఖండించారు. ఎన్టీఆర్ ఘాట్ దగ్గర నివాళులర్పించి మోత్కుపల్లి మీడియాతో మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా దీక్ష చేయబోతున్నట్లు మోత్కుపల్లి ప్రకటించారు. నేడు ఎన్టీఆర్ ఘాట్ దగ్గర ఒక్క రోజు నిరసన దీక్ష చేయనున్నట్లు వెల్లడించారు.ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయటం దుర్మార్గం అన్నారు. ఏడు, ఎనిమిది లక్షల కోట్ల బడ్జెట్ ఉండగా.. రూ.371 కోట్లకు చంద్రబాబు ఆశ పడతారా?, కక్ష సాధింపు చంద్రబాబుకు చేతకాదు.. జగన్ మాదిరి క్రిమినల్ అంతకంటే కాదు. అధికార మైకంలో ఉండి అహకారంతో జగన్ పరిపాలన చేస్తున్నారు. జగన్ గెలవాలని ఇదే ఎన్టీఆర్ ఘాట్‌లో ఆకాంక్షించాను. నా మాటతో దళిత వర్గాలన్నీ ఏకమై జగన్‌ను గెలిపించాయి. తల్లిని ఇంటి నుంచి బయటకు పంపిన చరిత్ర జగన్‌ది. అన్న కోసం పాదయాత్ర చేసిన షర్మిలకు జగన్ అన్యాయం చేశారు. రాజధాని లేని రాజ్యాన్ని ఏలుతోన్న నియంత జగన్. ఏపీకి తప్ప. తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలకు రాజధాని ఉంది. పిచ్చి నెత్తికెక్కింది. భయభ్రాంతులకు క్రియేట్ చేసి జగన్ రాజ్యం ఏలుతున్నారు. ఏపీలో ప్రజాస్వామ్య వాదులు మేల్కొనాలని పిలుపునిచ్చారు.చంద్రబాబు అరెస్ట్‌పై తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందించాలని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో కేసీఆర్ పనిచేశారు. నేను ఎన్టీఆర్ ప్రభుత్వంలో పనిచేశాను. రాజకీయాలు పక్కన పెట్టి కేసీఆర్ స్పందిస్తే.. ప్రజాస్వామ్యానికి మంచిదన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నా..వ్యక్తిగతంగానే చంద్రబాబు అరెస్ట్‌పై స్పందిస్తున్నాను. జగన్.. చంద్రబాబు నెత్తిన పాలు పోశారు. ఎన్నికల్లో చంద్రబాబు గెలుస్తారు. జగన్ మాదిరి దుర్మార్గం పరిపాలన రాజశేఖరరెడ్డి చేయలేదని మోత్కుపల్లి వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్ట్‌పై జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. త్వరలో రాజమండ్రి వెళ్ళి నారా భువనేశ్వరిని పరామర్శిస్తానని అన్నారు. అవకాశమిస్తే జైల్లో ఉన్న చంద్రబాబును కూడా పరామర్శిస్తా. రానున్న ఎన్నికల్లో దళితులు జగన్‌కు ఓట్లు వేయరు గాక వేయరు. చంద్రబాబు అరెస్ట్‌కు జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదు. జగన్ ఎవరకీ అక్కరకు రాని ముఖ్యమంత్రి. దళితుల ప్రాణాలకు జగన్‌కు లెక్క లేదు. జగన్ పాలనలో డాక్టర్ సుధాకర్ సహా.. కాకికాడ, పులివెందుల, చీరాల్లో దళితులపై హత్యలు జరిగాయని మోత్కుపల్లి గుర్తుచేశారు.

# డాక్టర్ పాల్సన్ రాజును ప్రశంసించిన ప్రముఖులు



**కరుణాపురం సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** లండన్ లో ఇంటర్నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డు 2023 అందుకున్న కరుణాపురం క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్, సోసైటీ ఆఫ్ క్రైస్ట్ ఫౌండర్ రెవ.డాక్టర్ సంగాల పాల్సన్‌రాజ్ ను శనివారం నూతన క్రీస్తుజ్యోతి ప్రార్దన మందిరంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. సోసైటీ జనరల్ సెక్రటరీ రెవ. డాక్టర్ జయప్రకాశ్ గోపు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.... ఆసియా లోనే అతి పెద్ద ప్రార్ధన మందిరం నిర్మించడంలో పాల్సన్‌రాజ్ కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. లండన్ బ్రిటీష్ పార్లమెంటులో ఇటీవల అవార్డు అందుకోవడం భారతదేశానికే గర్వకారణమని కొనియాడారు. ఈ మందిరంలోని రాగానే గొప్ప అనుభూతి, సంతోషం,సమాదానము పొందామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమీషన్ వైస్ చైర్మన్ శంకర్ లూకె, నెహెమ్యా బిషప్, ఎల్.పి. రాజు,మంద కుమార్, దర్మన్ సింగ్, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



**జనగామ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గానుగుపహడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వంగాల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.... పేరెంట్స్ రీడింగ్ కార్నర్ ఇంటివద్ద ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి ఆహ్లాదకరమైన చదువుకొను వాతావరణం కల్పించాలని, ఉపాధ్యాయులే కాక తల్లిదండ్రులు కూడా పిల్లలపట్ల బాధ్యతతో మెలిగినప్పుడే విద్యార్థులు చదువులో రాణించగలుగుతారని, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలను బాధ్యతగా ప్రతిరోజు బడికి పంపించినపుడే వారికి చదువు పట్ల ఆసక్తి కలుగుతుందని, వారి భవిష్యత్తు బాగుంటుందని, రీడింగ్, మైండ్ పాజిటివ్ గా ఉండాలని ప్రశంస, ప్రేమ, ప్రోత్సాహం తల్లిదండ్రులు అందించాలని, దీనిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిల్లలతో గౌరవపదంగా సంభాషించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కీర్తి లక్ష్మీ నరసయ్య విద్యా కమిటీ వైస్ చైర్ పర్సన్ గుర్రపు బాలమణి ఉపాధ్యాయులు లలిత, విద్యారాణి, స్రవంతి, జగదాంబ, ఆయాలు లక్ష్మీ, ఎలేంద్ర ఆశావర్కర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈనెల 25న హాలో ముదిరాజ్ ఛలో జనగామ

## ముదిరాజుల చైతన్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న హాలో ముదిరాజ్ ఛలో జనగామ ముదిరాజుల చైతన్య సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు అవకాశం కల్పించాలని ఒకప్పటిలా కాకుండా ముదిరాజులు ఇప్పుడు డిగ్రీలు పీజీలు పూర్తిచేసుకుని విద్యావంతులుగా ఉన్నందున రాజ్యాధికారం కోసం పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభను పెద్ద ఎత్తులో ముదిరాజ్ బిడ్డలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ముదిరాజ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పిట్టల రవి, జడల మల్లేష్, దండు కనకయ్య, నీరటి తిరుపతి చౌదారం, చిక్కుడు భాస్కర్, చీటకోడూరు, తిప్పరబోయిన రాంనర్సయ్య, వడ్లకొండ,గడ్డం ప్రభాకర్, పసరమడ్ల (సొసైటీ అధ్యక్షులు ) కీర్తి వీరేందర్ ముదిరాజ్ వారితోపాటు జనగాం ముదిరాజ్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, పట్టణాధ్యక్షుడు కాగితాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.





చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఎమ్మెల్సీ కవితక్క ని హైదరాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ శంకర్



జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామంలో మచ్చుపాటి వెంకన్న ఇంటి వద్ద ఉన్న వినాయకుని మండపం వద్ద అన్నదానం. గణేశుని కమిటీ సభ్యులకు అన్నదాన ఖర్చుల నిమిత్తం వేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య రూ. 2016 లు కమిటీ సభ్యులకు అందించారు. కమిటీ సభ్యులు అంబాల సతీష్, మర్చిపోటి అభిలాష్, మహిపాల రాజు, గైని నవీన్.

# జనగామ అసెంబ్లీ టికెట్ ముదిరాజులకు కేటాయించాలని

## పెద్దమ్మతల్లి గుడిలో పూజలు



**జనగామ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** ముదిరాజ్ యువజన సంఘం జనగామ ఆధ్వర్యంలో జనగామ అసెంబ్లీ టికెట్ ముదిరాజులకు కేటాయించాలని పెద్దమ్మ తల్లి గుడిలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ మాట్లాడుతూ.... 62 లక్షల పైగా ఉన్న ముదిరాజులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు ఒక్క సీట్ ని కూడా కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఇకనైనా కెసిఆర్ మనసు మారి జనగామ నియోజకవర్గ ఎం.ఎల్.ఎ. టికెట్ ని ముదిరాజులకు కేటాయించాలని పెద్దమ్మ తల్లికి పూజలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ పట్టణ అధ్యక్షులు కాగితాల అజయ్ ముదిరాజ్, ఇష్టబోయిన కళ్యాణ్ ముదిరాజ్, దాసరి అశోక్ ముదిరాజ్, నారదాసు అర్జున్ సాయి ముదిరాజ్, ఈశ్వర్ ముదిరాజ్, కళ్యాణి ముదిరాజ్, చంద్రకళ ముదిరాజ్ విజయ ముదిరాజ్ ప్రణీత ముదిరాజ్, దీప్తి ముదిరాజ్ పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతి రూపాన్ని తయారు చేసిన విద్యార్థులు



**జనగామ సెప్టెంబర్ 23 (ప్రజామంటలు):** వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా సెయింట్ మేరీస్ నెహ్రూ పార్క్ పాఠశాలలో మట్టి వినాయక ప్రతి రూపాన్ని తయారు చేయడంలో విద్యార్థులకు పోటీ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రకరకాల వినాయకుడు ప్రతిమను తయారు చేశారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు మొత్తం పాల్గొని సుమారు 250 మట్టి వినాయక ప్రతిమను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాల యజమాన్యం ప్రిన్సిపల్ బసాని శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బసాని శ్రీధర్ రెడ్డి మాట్లాడారు.

# 62 కోట్ల వ్యయంతో పైప్ లైన్‌కు శంఖుస్థాపన

## చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



**తరిగొప్పుల సెప్టెంబరు 23 (ప్రజామంటలు):** మండలంలోని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గండిరామారం మల్లన్న గండి రిజర్వాయర్ నుండి బొత్తలపర్రె గ్రామంలో అంగరప్పకుంట వరకు 62 కోట్ల వ్యయంతో పైప్ లైన్ కు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలు నీటి కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి ముందుంటారని తతెలిపారు. బొత్తలపర్రె గ్రామంలోని ఎత్తైన ప్రాంతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణంతో చెరువులకు నీటిని నింపేందుకు గాను ఈ ప్రాజెక్టును ప్రారంభంచమని తెలిపారు. దీని ద్వారా మండలంలోని అబ్దుల్ నాగారం, నర్సాపూర్, సోలిపూర్, అంకుషాపూర్, తరిగొప్పుల తదితర గ్రామాల చెరువులకు నీటిని నింపి రైతు నీటి కష్టాలను తీర్చేందుకు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గండిరామారం మల్లన్న గండి నుండి పైప్లైన్ వచ్చే మార్గమధ్యన చెక్ డ్యాములు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిపి జొన్నగోని హరిత సుదర్శన్, బొత్తలపర్రె గ్రామ సర్పంచ్ భూక్యా కమల రవి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూక్యా జుం లాలు నాయక్, తరిగొప్పుల ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, పార్టీ మండల కొరిడినేటరు జొన్న గోని కిష్టయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (24-09)_times of varha main (13-2).qxd 9/24/2023 4:59 AM Page 7



## జవాన్‌లో నయానతారకు అంత ప్రాధాన్యత లేదు



వెయ్యి కోట్ల మార్క్‌కు అతి చేరువలో ఉంది జవాన్ సినిమా. ఇప్పటికే రూ.950 కోట్లు కొల్లగొట్టిన ఈ సినిమా ఈ వీకెండ్ పూర్తయ్యే లోపు వెయ్యి కోట్ల మార్క్ టచ్ చేస్తుంది. అదే జరిగితే ఒకే ఏడాదిలో రెండు సార్లు రూ.1000 కోట్లు కొల్లగొట్టిన హీరోగా షారుఖ్ పేరిట సరికొత్త రికార్డును క్రియేట్ అవుతుంది. నార్త్, సౌత్ అని తేడా లేకుండా ప్రతీ చోట జవాన్ హవానే కొనసాగుతుంది. సినిమా రిలీజై రెండు వారాలు దాటిన వీకెండ్ వస్తే దీని జోరు తగ్గడం లేదు. ఇక ఈ సినిమాకు కలెక్షన్‌లు ఏ స్థాయిలో ఉన్నాయో.. కొన్ని రూమర్స్ కూడా చుట్టుముడుతున్నాయి. మరీ ముఖ్యంగా నయనతార.. అట్లీపై చాలా కోపంగా ఉందని, జవాన్‌లో దీపికా క్యారెక్టర్‌ను హైలెట్ చేశాడని, తన స్క్రీన్ టైమ్ దీపిక కంటే ఎక్కువగానే ఉన్నా.. మార్కులు మాత్రం దీపికాకే పడ్డాయని ఆగ్రహంతో ఊగిపోతున్నట్లు తమిళ మీడియాలు రాసుకొచ్చాయి. అయితే అందులో ఎలాంటి నిజం లేదని నయన్ కూడా క్లారిటీ ఇచ్చింది. అయినా కానీ వార్తలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. కాగా తాజాగా దీనిపై షారుఖ్ కూడా స్పందించాడు. ఈ మధ్య షారుఖ్ మాటి మాటికి ట్విట్టర్‌లో సెషన్ పేరిట కాసేపు అభిమనులతో ముచ్చటిస్తున్నాడు. ఈ క్రమంలో ఓ అభిమాని నయనతార రోల్ గురించి ప్రస్తావించాడు. దానికి షారుఖ్ స్పందించి.. ఈ సినిమాలో నయనతార పోషించిన సింగిల్ మదర్ క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉందని వెల్లడించాడు. అయితే నయనతారకు ఎక్కువ స్క్రీన్ స్పేస్ లేకపోయిందని అయినప్పటికీ ఆమె పాత్ర చాలా గొప్పగా ఉందని చెప్పుకొచ్చాడు. నిజానికి ఈ సినిమాలో ఇద్దరి క్యారెక్టర్స్ దేనికదే స్పెషల్. ఓ వైపు దేశ ద్రోహి అంటూ భర్తపై వేసిన నిందను కొడుకు తుడిచేస్తాడంటూ వీరుడి లక్షణాలను భోదించే తల్లిగా దీపికా.. మరోవైపు సింగిల్ పేరెంట్ క్యారెక్టర్‌లో నయన్ ఇద్దరి పాత్రలు వేటికవే సినిమాలో కీలకంగా నిలిచాయి.



# చంద్రముఖి -2 ట్రైలర్ వచ్చేసింది

చంద్రముఖి సినిమాకున్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఇప్పటికీ ఈ సినిమా చూస్తుంటే వెన్నులో వణుకు పుడుతుంది. అలాంటి సినిమాకు సీక్వెల తెరకెక్కుతుందంటే ఆడియెన్స్ ఏ రేంజ్‌లో అంచనాలు పెట్టుకుంటారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పైగా దెయ్యాలకు శరీరాన్ని అప్పుగా ఇచ్చే లారెన్స్.. ఇందులో హీరోగా చేస్తుండటంతో జనాల్లో కాస్త క్యూరియాసిటీ పెరిగింది. ఇక తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమాను సెప్టెంబర్ 28న గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తుండగా..

టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్రీ రిలీజ్ వేడుకను ప్లాన్ చేశారు. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి మేకర్స్ మరో సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. రెండు వారాల కిందట ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదల కాగా అది ప్రేక్షకులను కొసమెరుపు కూడా ఆకట్టుకోలేకపోయింది.

దానికి తోడు ట్రోలర్ రాయుళ్లకు కావాల్సిన స్టఫ్ అంతా ట్రైలర్‌లోనే కనిపించింది. ఇక కథ కూడా ఏ మాత్రం మార్చినట్లు లేదు. అదే కథను 4కేలో చూపించబోతున్న ఫీలింగ్ కలుగుతుంది. అయితే ఈ మూవీపై ఉన్న నెగిటివ్ బజ్‌ను పోగొట్టడానికి ఈ మూవీ నుంచి కొత్త ట్రైలం విడుదల కానుంది.

ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మిడియాలో తెలిపారు. ఈ కొత్త ట్రైలర్‌ను ఈరోజు సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉంటే చంద్రముఖి 2 బజ్ అంతా సెకండ్ ట్రైలర్ పైనే డిపెండ్ అయ్యుందేమో అని ఆడియన్స్ భావిస్తున్నారు.



# ఊహాకందని రేంజ్‌లో 157

### చిరు గట్టిగా ఆలోచించి బింబిసార దర్శకుడిని రంగంలోకి



ఆచార్యనే అనుకుంటే.. అంత కంటే పెద్ద ఫ్లాప్ వెంచర్‌గా భోళా శంకర్ నిలిచింది. ఈ సినిమా కొట్టిన దెబ్బతో చిత్రయూనిట్ మొత్తం అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయారు. రిలీజ్ ముందు వరకు ప్రమోషన్‌లతో హడావిడి చేసిన మేకర్స్ రిలీజ్ తర్వాత సైలెంట్ అయిపోయారు. ఇక ఈ సినిమా రిజల్ట్ తర్వాత మెగా ఫ్యాన్స్ బాధ అంతా ఇంతా కాదు. నిజానికి ముందు నుంచి ఈ సినిమాపై పెద్దగా ఎక్స్‌పెక్టేషన్స్ లేవు. అయితే కథ పరంగా చూసుకుంటే మంచి కమర్షియల్ సినిమానే. కానీ దర్శకుడు మోహర్ రమేష్ తన టేకింగ్‌తో కొంచెం కూడా ఆకట్టుకోలేకపోయాడు. ఇక ఇప్పుడు చిరుకు ఒక మంచి హిట్టు కావాలి. అది కూడా ఆశా మాశీ హిట్టు కాదు. కొడితే భోళాకు విమర్శలు చేసిన వారే.. ఈ సినిమాకు చప్పట్లు కొట్టేలా. దాని కోసం చిరు గట్టిగా ఆలోచించి బింబిసార దర్శకుడిని రంగంలోకి దింపాడు. బింబిసార తర్వాత దాని సీక్వెల్‌ను తెరకెక్కించాలని ముందుగా ప్లాన్ చేసుకున్న వశిష్ట అనుకోని విధంగా చిరు సినిమాను పట్టాలెక్కించాడు. టైటిల్ పోస్టర్‌తోనే సినిమాపై తిరుగులేని అంచనాలు నెలకొల్పాయి. పంచభూతాలను ఏకం చేసే ఓ కాలచక్రాన్ని పోస్టర్‌లో చూపిస్తూ మంచి ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేజర్ అప్‌డేట్‌ను డైరెక్టర్ వశిష్ఠ వెల్లడించాడు. ఇందులో చిరు వయసు మళ్లిన పాత్రలో కనిపించనున్నాడట. అంటే ప్రస్తుతం చిరంజీవి ఏజ్‌కు తగ్గ రోల్ చేయనున్నాడు. విక్రమ్‌లో కమల్, జైలర్‌లో రజనీలా వయసుకు తగ్గ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపాడు. ఈ సినిమాలో హీరోయిన్లు ఉంటారు కానీ రొమాన్స్ ఉండదని, ఇదొక ఫాంటసీ సినిమా.. ఆ జానర్‌కు తగ్గట్లే సినిమా నడుస్తుందని వశిష్ఠ తెలిపాడు. అంతేకాకుండా వశిష్ట తన చిన్నతనంలో జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా చూసి ఎంతగానో ఎంజాయ్ చేశానని, అప్పటి పిల్లలకు అదొక మధుర జ్ఞాపకమని చెప్పాడు. అదే విధంగా ఇప్పటి పిల్లలు కూడా ఈ సినిమాలో చిరును చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుందని మళ్లిడి వశిష్ఠ చెప్పుకొచ్చాడు. వశిష్ఠ అప్‌డేట్‌తో కేవలం మెగా ఫ్యాన్సే కాదు సగటు ఆడియెన్స్‌లో సైతం అమితాసక్తి నెలకొంది. ఇక ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌లు ఉండబోతున్నట్లు టాక్.. అందులో ఐశ్వర్య రాయ్, అనుష్క, మృనాళ్ తాకూర్ పేర్లు వినిపిస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా సినిమాకు అస్కార్ గ్రహిత ఎమ్.ఎమ్ కీరవాణి సంగీతం అందించనున్నాడు.

## నేడు ఇండియా-ఆస్ట్రేలియా రెండో వన్డే

### జట్టులో మార్పులతో బరిలో దిగనున్న ఆసీస్



మూడు వన్డేల సిరీస్ లో భాగంగా మొదటి వన్డేలో 5 వికెట్ల తేడాతో ఓడిపోయిన ఆస్ట్రేలియా జట్టు.. ప్రధాన మార్పులతో రెండో వన్డే ఆడనుంది. నేడు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా మధ్య రెండో వన్డే మ్యాచ్ జరగనుంది. తొలి వన్డేలో ఆస్ట్రేలియా జట్టు బౌలింగ్ చాలా బలహీనంగా కనిపించింది. ఆసీస్ జట్టులో కేవలం ఒక ప్రధాన ఫాస్ట్ బౌలర్, ఒక ప్రధాన స్పిన్నర్‌తో మాత్రమే స్టేడియంలోకి దిగారు. మిగిలిన వారంతా ఆల్‌రౌండర్లే. దీంతో బౌలింగ్ విభాగం బలంగా లేకపోవడంతో ఆస్ట్రేలియా ఓటమిని చవిచూసింది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో రెండో వన్డేలో టీమిండియాను కట్టడి చేసేందుకు బౌలింగ్ విభాగంలో మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకునే ఛాన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. మాథ్యూ షార్ట్ ప్లేస్‌లో సంఘాను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా.. జోష్ హేజిల్‌వుడ్ కూడా జట్టులోకి తిరిగి వచ్చే అవకాశాలున్నాయి. ఇక రెండో వన్డేలో కూడా.. మిచెల్ స్టార్క్, గ్లెన్ మాక్స్‌వెల్ అందుబాటులో ఉండరని ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ తెలిపాడు. ఈ స్టార్ ఆటగాళ్లిద్దరూ మూడో వన్డేలో ఆడాలని భావిస్తున్నారు.

## రెండో మ్యాచ్ పై వరుణుడి ప్రభావం?

ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మూడు వన్డేల సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో టీమిండియా గెలిచి శుభారంభం చేసింది. ఇప్పుడిదే ఉత్సాహంతో రెండో మ్యాచ్‌కు కూడా రెడీ అయ్యింది. అయితే భారత్ ఉత్సాహంతో వరుణుడు నీళ్లు చల్లే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇండోర్‌లోని హోల్కర్ క్రికెట్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 24) భారత్ ,ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండో వన్డే జరగనుంది. అయితే ఈ మ్యాచ్ జరిగే ఆదివారం రోజు ఇండోర్‌లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఎంపీసీఏ) మ్యాచ్ సమయంలో వర్షం కురిసినా మ్యాచ్‌ను నిర్వహిస్తామని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామంటూ కాస్త ఊరట కలిగించే వార్త చెప్పారు. ఈ విషయమై వాతావరణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వీపీఎస్ చందేల్ మాట్లాడుతూ.. 'సెప్టెంబర్ 24 అర్ధరాత్రి 12 గంటల వరకు హోల్కర్ స్టేడియం చుట్టూ పొడి వాతావరణం ఉంటుంది. అయితే మేఘావృతమైన వాతావరణం ఉంటుంది. ఇండోర్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. గత మూడు రోజులుగా నగరంలో కురుస్తున్న కొద్దిపాటి వర్షాల కారణంగా హోల్కర్ స్టేడియం మైదానం, పిచ్ ను ఎప్పటికప్పుడు మూసివేస్తున్నట్లు ఎంపీసీఏ అధికారులు తెలిపారు. వర్షం ఆగిన తర్వాత ఎండలు వచ్చినప్పుడల్లా మైదానం, పిచ్ పొడిగా ఉండేందుకు, మైదానంలో గడ్డి పచ్చగా ఉండేలా ఈ కవర్‌ను తొలగిస్తామని చెప్పారు. కాగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండో వన్డే హోల్కర్ స్టేడియంలో మధ్యాహ్నం 01:30 గంటలకు ప్రారంభమవుతుంది. మ్యాచ్ సన్నాహకాలపై ఎంపీసీఏ మీడియా మేనేజర్ రాజీవ్ రిసోద్కర్ మాట్లాడుతూ.. 'భారత్-ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ జరుగుతున్న సమయంలో వర్షం కురిసే అవకాశం ఉంది. అయితే మ్యాచ్ నిర్వహించేందుకు మెం రెడీగా ఉన్నాం. మ్యాచ్ జరిగేటప్పుడు మైదానం, పిచ్ సురక్షితంగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. దాదాపు 28 వేల మంది ప్రేక్షకులు ఉండే హోల్కర్ స్టేడియం మైదానంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచామని, మైదానం, పిచ్‌ను కవర్ చేసేలా కొత్త కవర్లను కూడా కొనుగోలు చేశామన్నారు. మ్యాచ్ జరిగే సమయంలో వర్షం పడే అవకాశం ఉన్నందున హోల్కర్ స్టేడియం మైదానంలో దాదాపు 120 మంది సిబ్బందిని ప్రత్యేకంగా మోహరిస్తున్నాం. మ్యాచ్ సమయంలో వర్షం పడితే ఈ సిబ్బంది వెంటనే మైదానాన్ని, పిచ్‌ను మూసివేస్తారు. వర్షం ఆగిన తర్వాత, ఈ కవర్లు వీలైనంత త్వరగా తీసివేస్తారు. తద్వారా వీలైనంత త్వరగా మ్యాచ్‌ని పునఃప్రారంభించేందుకు ఆస్కారం ఉంది' అని పేర్కొన్నారు.

# చరిత్ర తిరగరాసింది..

### అన్ని ఫార్మాట్స్‌లో టీమిండియా నెంబర్ ర్యాంక్



టీమిండియా మరో అద్భుతాన్ని సృష్టించింది. శుక్రవారం ఆస్ట్రేలియాపై భారీ విజయాన్ని నమోదు చేసుకున్న భారత క్రికెట్ జట్టు మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. అన్ని ఫార్మాట్స్‌లో నెంబర్ ర్యాంక్‌లో నిలిచి చరిత్ర తిరగరాసింది. ఇప్పటికే టీ20, టెస్టుల్లో మొదటి స్థానంలో ఉన్న టీమిండియా ఆస్ట్రేలియాతో విజయం తర్వాత వన్డేల్లో కూడా నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. వన్డేల్లో టాప్‌లో ఉన్న పాకిస్థాన్‌ని వెనక్కి నెట్టి మొదటి స్థానంలో నిలిచింది. ఇక ఐసీసీ వన్డే బౌలింగ్ లో నెంబర్ వన్ స్థానంలో సిరాజ్ చోటు దక్కించుకోగా.. %%20 బ్యాటింగ్ లో నెంబర్ వన్ ర్యాంక్ లో సూర్యకుమార్ యాదవ్ కొనసాగుతున్నాడు. టెస్టుల్లో నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా రవీంద్ర జడేజా ఉండగా, టెస్టుల్లో అశ్విన్ నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. అలాగే శుభ్‌మన్ గిల్ వన్డే బ్యాటింగ్‌లో రెండవ స్థానంలో ఉన్నాడు. ఇదిలా ఉంటే ఇలా మూడు ఫార్మాట్స్‌లో టీమిండియా మొదటి స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. టీమిండియా కంటే ముందు 2012లో దక్షిణాఫ్రికా ఈ అరుదైన ఘనతను సాధించింది. ప్రస్తుతం భారత్ ఈ లిస్ట్‌లో చేరడం విశేషం. టీమిండియా ప్రదర్శన గురించి చెప్పాలంటే ఇలానే చెప్పాలి. వరుస విజయాలు. అంతకు మించి ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్లు. భారత క్రికెట్ జట్టు ఈ మధ్య కాలంలో సృష్టిస్తున్న రికార్డులు అన్నీ ఇన్నీ కావు. ఆస్ట్రేలియాపై ఒక్క విజయం.. భారత్‌ను నెంబర్ వన్ వన్డే జట్టుగా నిలిపింది. మొహాలీలో జరిగిన తొలి వన్డేలో వర్షం అడ్డుపడ్డా.. మ్యాచ్ సజావుగా జరిగింది. టాస్ నెగ్గి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు షమీ మంచి ఆరంభాన్నిచ్చాడు. తొలి ఓవర్‌లోనే మిచెల్ మార్ష్ వికెట్ పడగొట్టాడు. వార్నర్ స్మిత్ రెండో వికెట్‌కు వందరన్స్ జోడించారు. ఆతర్వాత లబూషేన్, కామెరాన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, స్టాయినిస్.. రాణించినా.. ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. దీనికి కారణం మన స్పిన్నర్లు.. వారికి మించి షమీ షార్ప్ బౌలింగే. సరైన సమయంలో వికెట్లు పడగొట్టిన షమీ.. ఐదువికెట్లు తీసి కెరీర్ బెస్ట్ ఇచ్చాడు. దీంతో 276పరుగులకు ఆసీస్ ఆలౌట్ అయింది. చాలెంజింగ్ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు మంచి ఆరంభాన్నిచ్చారు. గైక్వాడ్, గిల్ ఆసీస్ బౌలర్లపై ఆధిపత్యం చూపించారు.

## నా మాట విననందునే సంజూకి కెరీర్ కష్టాలు

క్రికెట్ వరల్డ్ కప్‌కు ఎంపికైన టీమిండియా జట్టులో యువ క్రికెటర్ సంజూ శాంసన్‌కు చోటు దక్కకపోవడం పలువురు క్రికెట్ అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. సంజూ శాంసన్‌కు జట్టులో చోటు కల్పించకపోవడాన్ని తప్పుబడుతూ పలువురు మాజీ క్రికెటర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. శాంసన్‌ను పక్కనబెడుతూ బీసీసీఐ సెలక్టర్లు తీసుకున్న నిర్ణయం సరికాదంటూ విమర్శలు చేస్తున్నారు. ఐపీఎల్‌తో పాటు వన్డేల్లో బాగానే రాణించినా ఆసియన్ గేమ్స్, ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్, వరల్డ్ కప్‌కు ఎంపిక చేసిన జట్లలో సంజూకి మొండిచెయ్యి చూపడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో సంజూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో రచ్చ చేస్తూనే ఉన్నారు. సెలక్టర్లు ఉద్దేశపూర్వకంగానే శాంసన్‌ను పక్కనబెట్టారని ఏకిపారేస్తున్నారు. అద్భుతంగా రాణించినా.. దురదృష్టం వెంటాడితే అవకాశాలు దక్కవని.. సంజూ శాంసన్ ఇప్పుడు అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నాడని మాజీ వికెట్ కీపర్ ఊతప్ప కామెంట్స్ చేశాడు. ఎదురైన అ పరిస్థితులకు అనుగుణంగా సంజూ శాంసన్ ఆడలేకపోవడమే సెలక్టర్ల నిర్ణయానికి కారణమన్నది మరో వాదన. ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో శాంసన్ విఫలం చెందాడని కొందరు విశ్లేషిస్తున్నారు. భారత జట్టులో ఇప్పటికే ఇద్దరు కీపర్లు కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ ఉన్నందునే మరో కీపర్ సంజూకి జట్టులో చోటు దక్కలేదని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు. జట్టులో అవకాశాల కోసం సంజూ వేచిచూడాలని సలహా ఇచ్చారు. అయితే సంజూ శాంసన్ సొంత రాష్ట్రం కేరళకు చెందిన మరో మాజీ క్రికెటర్ శ్రీశాంత్ ఈ విషయంలో సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశాడు. పిచ్‌ను అర్థం చేసుకుని, పరిస్థితులకు తగ్గట్లు తన ఆటతీరును మలుచుకోవడంలో శాంసన్ విఫలం చెందాడని విమర్శించాడు. ఈ విషయంలో సంజూకి చాలా అవకాశాలు ఇచ్చినా వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. శాంసన్‌కు యాటిట్యూడ్ ఎక్కువ.. ఎవరి మాట వినడని వ్యాఖ్యానించాడు. అందుకే వరల్డ్ కప్ ఆడే టీమిండియా జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చిందని అభిప్రాయపడ్డాడు.

# వారణాసిలో కొత్త క్రికెట్ స్టేడియానికి శంకుస్థాపన

### ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ



దేశంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అందుబాటులోకి రానుంది. ప్రముఖ పుణ్యక్షేత్రం, కాశీ విశ్వనాథుడు కొలువైన వారణాసిలో కొత్త క్రికెట్ స్టేడియానికి ప్రధాని నరేంద్ర మోదీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, బీసీసీఐ కార్యదర్శి జై షా, మాజీ క్రికెటర్లు సచిన్ తెండూల్కర్, సునీల్ గావస్కర్, రవిశాస్త్రి తదితరులు హాజరయ్యారు. ప్రధాని మోదీ వారణాసి నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం గమనార్హమే. 'మహాదేవ్?' నగరంలోని ఈ స్టేడియం ఆయన?కే అంకితం ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. 'కాశీలో అంతర్జాతీయ స్టేడియం నిర్మించడం ద్వారా ఇక్కడి క్రీడాకారులకు మేలు జరుగుతుంది. పూర్వాంచల్? ప్రాంతానికి ఈ స్టేడియం స్టార్? అవుతుంది. ఈరోజు నుంచి ఆసియా గేమ్స్ ప్రారంభమవుతున్నాయి. ఈ క్రీడల్లో పాల్గొంటున్న అథ్లెట్లకు శుభాకాంక్షలు. క్రీడల పట్ల ప్రజలకు ఉన్న దృక్పథంలో వచ్చిన మార్పే భారత్? సాధించిన విజయానికి నిదర్శనం. ఒలింపిక్ పోడియం స్కీమ్?- టాప్స్? వంటి పథకాలతో క్రీడాకారులకు ప్రతి స్థాయిలో ప్రభుత్వం సహాయం చేస్తోంది' అని మోదీ వివరించారు. ఈ స్టేడియాన్ని శివతత్వం ఉట్టిపడేలా డిజైన్ చేశారు. శూలాన్ని పోలిన ఫ్లడ్‌లైట్లు, శివుడి చేతిలో ఉండే ఢమరుకం రూపంలో పెవిలియన్ స్టాండ్ నిర్మించనున్నారు. గంగా ఘాట్ మెట్ల మాదిరిగా ప్రేక్షకుల గ్యాలరీ ఉండనుంది. స్టేడియం ప్రవేశ ద్వారంలో బిల్వ పత్రం ఆకును పోలిన మెటాలిక్ షీట్‌లను ఏర్పాటు చేయనున్నారు. పైకప్పు అర్ధ చంద్రాకారాన్ని ప్రతిబింబించనుంది. సుమారు 30,000 సీటింగ్ సామర్థ్యంతో స్టేడియాన్ని నిర్మించనున్నారు.ఈ స్టేడియం నిర్మాణానికి అవసరమైన 121 ఎకరాల భూసేకరణ కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.121 కోట్లు వెచ్చించింది.స్టేడియం నిర్మాణానికి రూ.330 కోట్లు ఖర్చుకానుంది.ఈ స్టేడియం నిర్మాణం పూర్తి అయితే కాన్పుర్, లఖ్‌నవూల తర్వాత ఉత్తర్?ప్రదేశ్‌లో మూడో అంతర్జాతీయ స్టేడియం కానుంది. వారణాసిలోని రాజతలాబ్ ప్రాంతంలోని రింగ్ రోడ్‌కు సమీపంలో నిర్మించనున్న ఈ స్టేడియం 2025 డిసెంబర్ నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com